సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 29 అక్టోబర్ 2024 : పేజీలు 8

# క్రీడలతో పాటు విద్యలోనూ రాణించాలి

## విజేతలను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్ : నేషనల్ కర్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయ స్థాయి విజేతలుగా స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం విజేతలను ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాండిచ్చేరి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన థర్డ్ ఫ్లోర్ కర్లింగ్ నేషనల్ ఛాంపియన్ షిప్‌లో విజేతలుగా కమలాపురం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులు నిలవడం అభినందనీయమన్నారు. 10వ తరగతి చదువుతున్న దీక్షిత మిక్స్ డబుల్స్‌లో కర్లింగ్ చాంపియన్ షిప్ లో - కాంస్యం పథకం సాధించిందని జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న 10వ తరగతి చదువుతున్న పూజిత, చందన ప్రియ 9వ తరగతి చదువుతున్న హరిక, జెస్సికాను ఈ గేమ్‌లో ఆడారని ఆయన తెలిపారు. కార్యక్రమములో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తులసమ్మ, పీఈటి చంద్ర కళావతి పాల్గొన్నారు.

### వావ్! పెనగలూరులో

# రెవిన్యూ బ్రహ్మాలు

**వారు గీసిందే రికార్డు ...రాసిందే అడంగల్**

**దోచుకునే వారికి రెడ్ కార్పెట్ ... కబ్జాలు చేస్తున్నా ప్రేక్షక పాత్ర**

**ప్రజలకు చుక్కలు చూపిస్తున్న తహసీల్దార్**





**మనం తరచూ ఎవరి పరిస్థితి అయినా బాగా లేకుంటే వారి రాత బ్రహ్మ అలా రాశాడు ఏమి చెయ్యలేమని చెప్పడం వింటేంటాం. అయితే... పెనగలూరు మండలంలోని రెవిన్యూ శాఖలో పని చేస్తున్న బ్రహ్మలు రాత రాశారంటే వారు ఖచ్చితంగా కోటీశ్వరులు అవుతారు. ఎందుకంటారా భూములు సంపాదించుకోవాలనుకునే వారికి ఇక్కడ ఉన్న వారు బ్రహ్మరాత కంటే బలంగా రికార్డులలో రాతలు రాసేస్తున్నారు మరి.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఆ మండలంలో వారు రాసింది రాత, గీసిందే స్కెచ్, తయారుచేసిందే రికార్డ్. ప్రభుత్వ భూముల కబ్జాకు కేరాఫ్ అడ్రస్ ఆ మండలం. రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధి కంటే ప్రభుత్వ భూముల ఆక్రమణలకు ఎక్కువగా ప్రాముఖ్యత పొందిన పెనగలూరు మండలంలో బ్రహ్మ దేవుని మించి రెవిన్యూ రికార్డులలో రాతలు తారుమారు చేసి అనేకమందిని రోడ్డున పడేస్తున్నారు. వివరాల్లోకి వెళితే సింగారెడ్డిపల్లి రెవిన్యూ గ్రామంలోని 706 సర్వే నెంబర్‌కు సంబంధించి రికార్డులను తనిఖీ చేస్తే బ్రహ్మ రాతను మించి రాయగల క్రియేటర్లు రెవిన్యూ శాఖలో ఉన్నారని ఇట్టే అర్థమయిపోతుంది. అసలు 706 సర్వే నెంబరు ఒకప్పుడు గ్రామంగా ఉండి నేడు పాటుపడిన మొండి గోడలతో గ్రామ కంఠంగా రికార్డులలో దర్శనమిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ భూమిపై 706-1,706-2 నంబర్లతో సబ్ డివిజన్ అయినట్లు, 706-2 సర్వే నెంబర్లు వేరొకరికి ఎకరా భూమి పట్టా ఇచ్చినట్లు రికార్డు దర్శనమిస్తుండడం, అడంగల్, డికేటి రిజిస్టర్ చూస్తుంటే బ్రహ్మ తలరాతలు రాస్తే, ఇక్కడి ఘనులు రెవెన్యూ లో అడ్డగోలుగా తప్పుడు రాతలు రాస్తూ ప్రభుత్వ భూములతో పాటు, గ్రామ కంటాలను కూడా అప్పనంగా ఇతరులకు అప్పగిస్తున్నారు. వీరు రాసే తప్పుడు రికార్డులను తీసుకొని కొందరు కోర్టు మెట్లు ఎక్కి తమ అక్రమాన్ని సక్రమం చేసుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. ఉచితంగా వచ్చే వాటిని ఆశించే వారి తప్పు లేకపోయినా ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ రికార్డులన్నీ తారుమారు చేస్తున్న వారిపై మాత్రం కఠిన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి తప్పకుండా ఉంది. అయితే ఇది ఎవరి హయాంలో జరిగిందో ఎవరు చేశారో తెలియదు కానీ పెనగలూరు మండలంలో ఇష్టారాజ్యంగా రికార్డులు తారుమారైన ఉన్నతాధికారులు కొంచెం కూడా స్పందించిన దాఖలాలు లేవు. మిగతా 2లో

### భూసేకరణలో....

# అంతులేని అక్రమాలు





IN THE HIGH COURT OF ANDHRA PRADESH :: AMARAVATI
(Special Original Jurisdiction)

WEDNESDAY, THE THIRTEENTH DAY OF MARCH
TWO THOUSAND AND TWENTY FOUR

PRESENT

THE HON'BLE SRI JUSTICE RAVI CHEEMALAPATI

WRIT PETITION NO: 5059 OF 2024

Between:

Eri Gurrama @ Theresamma, W/o. E. Ramaiah @ Siddaiah, Aged about 77 years, Occ: Housewife, R/o. H. No. 5/77, Giri Nagar, Porumamilla Mandal, Rangasamudram Village, YSR Kadapa District, Andhra Pradesh.

...PETITIONER

AND

1. The Union of India, Rep by its Chairman, Ministry of Road Transport and Highways(MORTH), New Delhi.
2. The state of Andhra Pradesh, Rep. by its Principle Secretary Revenue Department, Secretariat Buildings, Velagapudi, Amaravathi, Guntur District, Andhra Pradesh.
3. The District Collector, YSR Kadapa District, Kadapa, YSR Kadapa District.
4. The Joint Collector, YSR Kadapa District, Kadapa, YSR Kadapa District.
5. The Competent Authority (Land Acquisition) and Revenue Divisional Officer, Badvel, YSR Kadapa District, Andhra Pradesh.
6. The Tahasildar, Porumamilla Mandal, Porumamilla, YSR Kadapa District.

...RESPONDENTS

Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue a Writ, order or direction, more particularly one in the nature of Writ of Mandamus, declaring the orders in Ref. No. D. Dis.E/369/2023, dated 30.01.2024 issued by the 5th respondent illegal, arbitrary, Capricious and violations ... ions under section 3H(4) of National Highways Act, 1956, ...

**నీవు పేదోడివా....ధనికుడివా ..అవన్నీ మాకు అనవసరం సిక్స్ వే 167 బి జాతీయ రహదారి నిర్మాణ భూసేకరణలో నష్ట పరిహారం తీసుకోవాలంటే ఈచేతిలో కరెన్సీ కట్టలుపెట్టు ఆచేతిలో నష్టపరిహారం తీసుకో అన్న రీతిలో రెవెన్యూ అధికారులు దళారుల ముఠా ద్వారా దుకాణం తెరిచి పేదోడిని పిప్పి పీల్చేస్తున్నారని బాధితులు కన్నీటి పర్యం ఆవుతున్నారు. సిక్స్ వే 167 బి జాతీయ రహదారి నిర్మాణ భూసేకరణ లో అంతులేని అక్రమాలు, పేదవాడి భూమినీ దోపిడీ చేసి నష్టపరిహారం కొట్టేస్తున్న దోపిడిగాళ్ళ ముఠా భాగోతాలు ఒక్కొక్కటిగా చీకటి నిజాలు వెలుగులోకి వస్తున్నాయి.**

పోరుమామిళ్ళ రూరల్, మేజర్‌న్యూస్ : దోపిడీగాళ్ళకు పేదోడికి అన్యాయం జగకుండా కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు దోపిడీ ముఠాకు బయటకు కనిపించకుండా నీడలాంటి గాడ్ పాదర్లుగా ముందుండి నడిపిస్తున్నారు. కరెన్సీ కట్టల తూకం బట్టి ఇక్కడ నష్టపరిహారం మంజూరుకు సిపారస్సులు వెళ్తాయి. భూములు కోల్పోయిన అసలైన రైతుల దగ్గర కరెన్సీ కట్టలు కనబడకుంటే అసలు భూమి నీది కాదు, ఇతరులదని, వారికి పట్టాలు, ఆన్‌లైన్ ఉన్నాయంటూ దళారి ముఠా ద్వారా బెదిరించడం జరుగుతుంది. భయపడినా వారు బయటకు చెప్పుకోలేక అప్పో సప్పో తెచ్చి ఇచ్చి సిపారస్సు చేయించుకుంటూ లోలోపల మదనపడుతున్నారు. కరెన్సీ కట్టలు తీసుకురాకుంటే అప్పటికప్పుడు పేక్ పట్టాలు పుట్టించడం, వీరు తయారు చేసిన ముఠాలోని వ్యక్తి పేరును సిపారస్సు చేయడం, మాదంటే మాది అని ఇద్దరి మధ్య ఘర్షణ పెట్టడం వారు రాజీకి వచ్చేలా చేయడంలో మన పోరుమామిళ్ళ మండల రెవెన్యూ అధికారులకు తెలిసిన మాయలు మంత్రగాళ్ళ కూడా రావనేది నగ్నసత్యం. మొత్తానికి సిక్స్ వే 167బి జాతీయ రహదారి వారికి కాసుల కట్టలు కురిపిస్తున్నాయి. బెంగుళూరు, అనంతపురం నుండి శింగ రాయకొండ అమరావతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సిక్స్ లైన్ 167 బి జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు విడుదల చేసింది. ఈ జాతీయ రహదారికి కావాల్సిన భూములు కేటాయించే విషయంలో రెవెన్యూ, దళారుల ముఠా దనాశకు సర్వేలో అంతా గోల్ మాల్ చేసి ప్రభుత్వ భూమిని ఏదో ఒక రైతు పేరుతో అప్పటిక ప్పుడు పట్టాలు చేసి అధికారులు దోచుకున్న వైనం చీకటి పొరలు చీల్చుకొని వెలుగులోకి వచ్చింది. అది ఏమంటే మాకు తెలియదు అంటారు మన రెవెన్యూ పెద్దలు. నిధులు పక్కదారి పట్టించారు.

**నా నష్టపరిహారం కాజేస్తున్నారు: గురమ్మ అలియాస్ తేరేసమ్మ :**

రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 1185/1 లో 4.16 ఎకరములు భూమిని 1989లో బద్వేలు సబ్ రిజిస్టర్ డ్యాకుమేంట్ నెంబర్ 1910/1989గా కొనుగోలు చేసుకొని అదే భూమిలో నివాసం ఉండి సిమెంట్ ఇటుకల బట్టి నిర్వహిస్తూ ఉండేవారము. అయితే 2017 లో 167బి జాతీయ రహదారిలో 2.46 ఎకరములు దారిలో పోతుందని అధికారులు చెప్పడంతో 5లో

## ఎన్.వి.ఎస్ గిరిజన కాలనీని 40 సంవత్సరాలుగా దత్తతు



సొంత నిధులతో పొలాలకు వెళ్లేందుకు రోడ్లను అభివృద్ధి చేయిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల

రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం ఎన్.వి.ఎస్ గిరిజన కాలనీని 40 సంవత్సరాలుగా దత్తతు తీసుకొని అనేక రకాలుగా ఆ కాలనీ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు కృషి చేశారు. ఎన్.వి.ఎస్ గిరిజన కాలనీలో నివాస

### నాలుగు దశాబ్దాలుగా గిరిజనుల అభివృద్ధికి కృషి

ముంటున్న ప్రజలకు నాలుగు దశాబ్దాలుగా అనేక విధాలుగా సేవలు చేస్తూ గిరిజనుల అభివృద్దే ద్యేయంగా అక్కడ నివాసం ఉంటున్న ఒక్కొక్క కుటుంబానికి 3.5 ఎకరాలు చొప్పున భూ పట్టాలను ఇప్పించి, గ్రామంలో ప్రతి వీధికి సిమెంటు రోడ్లను వేయించి. గ్రామానికి చుట్టుపక్కల నాలుగు వైపుల నుండి తారు రోడ్లు వేయించడమే కాకుండా ప్రజల పొలాలకు వెళ్లడానికి ఎన్.వి.ఎస్ గిరిజనకాలనీ రోడ్లను తయారు చేయించారు. కొద్ది రోజుల క్రితం పడిన వర్షాలకి పొలాలకు వెళ్లే రోడ్లన్నీ దెబ్బతిని పోగా గ్రామస్తులు బత్యాలని సంప్రదిం చడంతో సోమవారం రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలని జెసిబి ఏర్పాటుచేసి సొంత నిధులతో పెరికించి కొత్త రోడ్లలా తయారు చేయించారు. ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్ గిరిజన కాలనీ ప్రజలు అడిగి అడగకముందే మా సమస్యలను తెలుసుకొని 4 దశాబ్దాలుగా మాకు అందుబాటులో ఉండి అన్నీ వారే చూసుకుంటున్న బత్యాలకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిఎం సహాయక నిధి చెక్కులు పంపిణీ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం సహాయక నిధి నుండి విధులనుండి విడుదలై నిధులను వివిధ వ్యాధుల భారిన పడిన 17 మంది బాధితులకు రూ. 14, 67,605లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మైదుకూరు నియోజవకవర్గానికి చెందిన దాదాపు 17మందికి స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆరోగ్యాన్నికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని గత వైసిపి ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్‌ను వారి అనుచరులకు ఇచ్చి దుర్వినియోగం చేశారని కాని తెలుగుదేశం ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు వినియోగిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బాబు, ధనపాల జగన్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## దోమపోటు నివారణ కోసం పసుపు తెలుపు పల్లాలు




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం యర్రబెల్లి తండాలో రైతుల పొలాలకు క్షేత్ర సందర్శనతో పాటు రైతుల పొలాలకు సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు తెలియజేస్తున్న మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి స్థానిక రైతులతో పొలాలను పరిశీలించిన గ్రామములోని ప్రజలతో స్థానిక తండాలో ప్రమీల బాయ్ అనే రైతు పొలాన్ని సందర్శించి రోజా పూల మొక్కల తోటలో రసం పిలుస్తున్న పురుగులు గుర్తించి దోమపోటు నివారణకు పసుపు, తెలుపు, నీలం పల్లాలను పురుగు ఉధృతిని తగ్గించడానికి కోసం లింగాకర్షణ బుట్టలు పెట్టించడం జరిగింది. అన్ని రకాల పోషక లు సూక్ష్మజీవులు అభివృద్ధి కోసం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో జీవామృతం తయారీ చేయించడం జరిగింది. అదేవిధంగా మొక్కల మధ్య పలుపంటలు పెట్టుకోవడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చని పెట్టుబడిని తగ్గించుకొని మంచి దిగుబడిని పొందచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో సిడిఐ సుభాని, ఐసిఆర్‌పిస్ ప్రవీణ, ప్రమీల భాయ్, జయలత, లక్ష్మీదేవి రైతులు పాల్గొన్నారు.

## నేడు పులివెందుల రానున్న మాజీ సీఎం

### మూడు రోజులపాటు జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటన



పులివెందుల మేజర్ న్యూస్: నేడు మంగళవారం 29వ తారీకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పులివెందుల తాలూకా పర్యటన ఉన్నట్లు పార్టీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జగన్మోహన్ రెడ్డి పర్యటన వివరాలు పార్టీ నేతలు తెలియచేస్తూ ఉదయం 10.45 గంటల ప్రాంతంలో ఇడుపులపాయ చేరుకుంటారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. వైయస్ జగన్ మూడు రోజుల పాటు పులివెందులలో అందుబాటులో ఉంటారని పార్టీ నేతలు తెలిపారు. కావున వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందుబాటులో ఉంటారని నాయకులు కార్యకర్తలు అభిమానులు జగన్మోహన్ రెడ్డి కలవచ్చునని తెలిపారు.

## నిర్లక్ష్య వైఖరితో స్పందించని 108 సర్వీసులు

### గంటలు తరబడి విలవిలలాడుతున్న క్షతగాత్రులు




జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: నిర్లక్ష్య జ్వరంతో స్పందించని 108 సర్వీస్ లో గంటలు తరబడి వేసి చూసిన క్షతగాత్రులు జమ్మలమడుగు పట్టణంలోని నాలకట వీధిలో ఉన్న ముసలావిడ రోడ్డుమీద ప్రయాణిస్తూ కింద పడడం జరిగింది. నడవడానికి వీలు లేక ఇబ్బంది పడుతూ అక్కడే విలువలు ఆడుతున్నారు వైద్య సేవల కోసం 108 సర్వీస్కు ఉదయం 10 గంటలనుండి ఫోన్ చేసినా 108 సర్వీస్ వారు ముద్దనూరు నుండి అంబులెన్స్ సర్వీస్ వస్తుందని తెలిపారు. సాయంత్రం 5 అయినప్పటికీ స్పందించని అంబులెన్స్ సర్వీస్ లు 108 సర్వీసులు రాకపోవడంతో ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి 108 సర్వీసుల నుండి సరైన కాలంలో సేవలు అందించడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే వీటిపై దృష్టి సారించి 108 సర్వీసుల సిబ్బందిపై తగిన సూచనలు చేయాలని ప్రజల కోరారు. సరైన కాలంలో స్పందించినప్పుడు 108 సర్వీస్‌లు అందించ లేనప్పుడు ప్రమాదాలు జరిగినప్పుడు 108 సర్వీసులు వల్ల ఏం లాభమని క్షతగాత్రులు వాపోతున్నారు.

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్య ధోరణి వద్దు

### ఎంపిడివో: కుళాయిబాబు

చింతకొమ్మాదిన్నె, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలపై నిర్లక్ష్య ధోరణి వహించవద్దని పేర్కొన్నారు. మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి కుళాయిబాబు, సోమవారం రసూల్ పల్లి గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పైన సచివాలయాలకు వచ్చే ప్రజలకు వారి సమస్యలు తెలుసుకుని వారితో వినమ్రయంగా మాట్లాడి సమస్యను నిర్దిష్ట సమయంలోగా పరిష్కారం అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. అదేవిధంగా పింఛన్ పంపిణీ సమయంలో ఉదయం ఐదు గంటలకల్లా లాగిన్ అయి జిల్లాలో మన మండలం టాప్ వన్ లో ఉండేలా చూడాలని ఆదేశించారు,సచివాలయ సిబ్బంది కూడా కచ్చితంగా టైం ను పాటించాలని, విధి నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరించి, ఆటు ఆఫీసుకు ఇటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా చూడాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి వెంకటసుబ్బారెడ్డి మరియు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే లక్ష్యం

### టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆ పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్టి అన్నారు. సోమవారం ఇంఛార్జి బిటెక్ రవి ఆదేశానుసారం స్థానిక సంత బజార్‌లోని ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వ నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. అలాగే సిఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలు ఆకర్షితులై సభ్యత్వ నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తకు టిడిపి అండగా ఉంటుందని, వీరి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్, వేమాకుమార్, మడక శ్రీను, యూనిట్ సభ్యుడు జబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

### ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు



కడప, క్రైం, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు.

## ఉచిత మినుము మినీ కిట్ విత్తనాలు పంపిణీ



చెన్నూరు,మేజర్‌న్యూస్ : జాతీయ ఆహార భద్రత పథకం (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ స్కిట్) భాగంగా రబీ 2024లో వంద శాతం సబ్సిడీ పై విబిఎన్ -8 రకం మినుము విత్తనాలు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి తెలిపారు.ఈ ఉచిత మినుము విత్తనాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్ హాజరై ఉప్పరపల్లి, శివాలపల్లి గ్రామాల రైతులకు వారు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండలానికి 500 మినీ కిట్లు మంజూరయ్యాయని ఒక్కొక్క కిట్ లో 4 కేజీలు విత్తనాలు ఉంటాయని చెప్పారు.మినీ కిట్ల ద్వారా పంపిణీ చేసిన విత్తనాలు విత్తన శుద్ధి చేసి రైతులకు అందించడం జరిగిందన్నారు. మినీ కిట్ విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా దగ్గరలోని రైతు సేవా కేంద్రాలలో పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నకలుతో సంప్రదించాలని తెలిపారు.బయోమెట్రిక్ ద్వారా విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఏఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ కుమార్ రెడ్డి, కమలి, రెడ్డి నాగేశ్వరి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పనులు చెల్లించాలి

### మున్సిపల్ కమిషనర్ శేషఫణి



యర్రగుంట్ల, మేజర్ న్యూస్: పట్టణ ప్రజలకు ప్రస్తుత 20 24-25 ఆర్ధిక సంవత్సరమునకు సం బందించిన ఆస్థి పన్ను, నీటిపన్ను, పాత బకాయిలు చెల్లింపునకు గడువు ముగుస్తున్నంది. పన్ను చెల్లింపుదారు లందరు ఈ నెల ఆఖరులోపు మీ యొ క్క పూర్తి పన్నులను మీ దగ్గరలో ఉన్న సచివాలయంలో లేదా మునిసిపల్ ఆఫీ సు కౌంటర్ లో లేదా ఆన్లైన్ ద్వారా చెల్లించవలెను. లేని యెడల మీ యొక్క నీటి కుల్లాయి కనెక్షన్ తొలగించబడును, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టం ప్రకారము చర్యలు తీసుకొనబడను అని నగర కమిషనర్ తెలిపారు.

## మంత్రి కార్యాలయంలో పోటెత్తిన జనం

### జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారులు



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణం లోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్ బాధితులకు భరోసానిస్తోంది. ప్రజాదర్బార్‌కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, జిల్లాల నుంచి కూడా ప్రజాదర్బార్‌కు పలు సమస్యలపై ప్రజలు పోటెత్తారు. వారందరినీ ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీలు స్వీకరించారు.

## ఫర్నిచర్ షాప్‌ను ప్రారంభించిన మంత్రి



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ రాయచోటి పట్టణం, మదనపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన ఫర్నిచర్ షాప్‌ను సోమవారం మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ మండి పల్లి వీరాభిమాని పటాన్ షాహుల్ ఫర్నిచర్ షాప్ ఏర్పాటు చేయడం సంతో షంగా ఉందన్నారు. పటాన్ షాహుల్ ఫర్నిచర్ షాపు దినదినాభివృద్ధి చందా లన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి షాపులు మరిన్ని ఏర్పాటుచేసి అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యరెడ్డి, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు

### - టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్




మదనపల్లె, మేజర్‌న్యూస్ : అభివృద్ధి, సంక్షేమ పాలన చూసి ఓర్వలేక మాజీ సీఎం జగన్ విమర్శలు చేస్తున్నారని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ ఆరోపించారు.సోమవారం ఆయన మాట్లాడుతూ తల్లి, చెల్లి కూడ జగన్ మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంచు తున్నాదనే ఆరోపణల్లో ఎంత మాత్రం నిజం లేదని ఖండించారు. గతంలో వైకాపా ప్రభుత్వంలో 9సార్లు కరెంట్ ఛార్జిలు పెంచారని విమర్శలు గుప్పించారు. జగన్ ప్రభుత్వం నిర్ణయాలు రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి నెట్టేశా రన్నారు. రాష్ట్రంలో నేడు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగు తున్నాయిని విమర్శించారు.ఓవైపు రోడ్ల నిర్మాణాలు,మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర భౌగోళిక స్వరూపాన్ని మార్చేస్తున్నాయని పేర్కొన్నారు. దేశానికే దిక్సూచిగా అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర రాజధానిని కేంద్రంలోని రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనుసంధానం చేసేందుకు జరుగుతున్న పనులే నిదర్శనమన్నారు.

## కోడూరు సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) కడప జిల్లా యోగివేమన విశ్వవిద్యాలయంలో జరిగిన సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు రైల్వేకోడూరు చెందిన సాయి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు పిజస్వంత్, ఎన్.కళ్యాణ్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భం గా బాల్య దశ నుంచే వీరు క్రీడలలో విశేష కృషి చేసినారని అందుకే సౌత్ జోన్ క్రీడలలో ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. అనంతరం వీరు ఇరువురుని కళాశాల డైరెక్టర్లు ఫిజికల్ డైరెక్టర్ పుల్లారావులు అభినందించారు.

## వాసవి క్లబ్ జిల్లా వైస్‌గవర్నర్గా పెండ్యాల విజయ్ కుమార్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) ఆదివారం పుట్టపర్తి లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 206 ఎ గవర్నర్ వార్షిక డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ జరిగిన సందర్భంలో రైల్వేకోడూరు వాసవి క్లబ్ జిల్లాలో నలుగురికి పదవులు వచ్చినట్లు జిల్లా వైస్ గవర్నర్ పెండ్యాల విజయకుమార్ తెలిపారు. ఇందులో పొన్నూరు నిరంజన్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా గాదం శెట్టి సుమన్ కుమార్, రీజియన్ చైర్మన్గా తిరునామల కుమార్, జోన్ చైర్మన్గా ఎంపిక చేసినట్లు పెండ్యాల విజయకుమార్ తెలిపారు. ఈ పదవులకు 2025 సంవత్సరం పాటు పదవుల్లో ఉంటారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎంపికైన వీరిని ఘనంగా సత్కరించారు.

## నవంబర్ 29న మదనపల్లె టౌన్ బ్యాంక్ ఎన్నికలు

### - షెడ్యూల్డ్ వెల్లడించిన ఎన్నికల అధికారి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఎన్నికలను నవంబర్ 29న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, అసిస్టెంట్ సబ్‌రిజిస్ట్రార్ దుర్గమ్మ, సీఈఓ పివి ప్రసాద్ వెల్లడించారు. సోమవారం స్థానిక సిటిఎం రోడ్డులోని కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ దుర్గమ్మ, సిఈఓ ప్రసాద్ మాట్లాడుతూ కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకుకు సంబంధించి మదనపల్లిలో రెండు, పుంగనూరు నందు ఒకటి కలిపి మూడు బ్రాంచులు ఉన్నాయన్నారు. మూడు బ్రాంచుల్లోనూ 3401 మంది సభ్యులు ఉన్నారని,వీరందరికీ ప్రస్తుతం ఓటు హక్కు ఉందన్నారు.అయితే 90 రోజులలోపు డిఫాల్టరుగా ఉన్న వారికి ఓటు హక్కు తీసేయడం జరుగుతుందని,ఆ విధంగా 204 మందికి నోటీసులు జారీ చేశామని,వీరందరూ గడువు తేదీలోగా కంతులు చెల్లించి ఓటు హక్కును పొందాలన్నారు.ఇకపోతే బ్యాంకులో కంతులు పూర్తిగా చెల్లించి,అప్పు లేకుండా ఉన్న వారికి మాత్రమే డైరెక్టరుగా పోటీ చేసే అవకాశం ఉందన్నారు. నవంబర్ 11న ముఖ్య కార్యదర్శిచే ఎన్నికల జాబితా ప్రచురిం చడం జరుగుతుందని, 22వ తేదీ నామినేషన్ వేసుకోవచ్చు నన్నారు.23వ తేదీ పరిశీలన, 24న ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు.ఎన్నికలు అన్నివార్యమైతే 29వ తేదీ ఎన్నికల నిర్వహించి,అదే రోజున లెక్కింపు చేయడం జరుగుతుందన్నారు. మెంబర్లు ఈ ఎన్నికలకు సహకరించాలని వారు కోరారు.

## మున్సిపల్ పాఠశాలల ఆయాలకు కనీస వేతనం అమలు చేయాలి




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఏన్నో ఏళ్ల తరబడి మున్సిపల్ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న ఆయాలకు కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగులో ఉన్న ఆరు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో పాఠశాలల ఆయాల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి మున్సిపల్ పాఠశాలల్లో దాదాపు 30 మంది పార్ట్ టైం,ఫుల్ టైం పేరుతో పనిచేస్తూ ఫుల్ టైం వర్కర్లకు రూ.8 వేలు, పార్ట్ టైంవర్కర్లకు రూ.4 వేలు వేతనాలు ఇస్తు న్నారని, ఇచ్చే అరకొర వేతనాలు కూడా ఆరునెలలుగా లేకపోవడంతో దాని మీదే ఆధారపడిన ఆయాల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈనెల 31వ తేదీన ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మదనపల్లి పట్టణంలో జరిగే జెండా ఆవిష్కరణలు, బహిరంగ సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ నాయ కులు మస్తాన్, సంజీవా, ఆయాలు మాధవి, రెడ్డమ్మ, సుబ్బలక్ష్మి, నారా యణమ్మ, రమాదేవి, తులసి, రామలక్ష్మమ్మ, అలివేలు, ఫరీదా, అమరావతి పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో ఐఈఈఈ డే వేడుకలు



కురబలకోట, మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు (ఐఈఈఈ) డే వేడుకులను సోమవారం జరుపుకున్నారు.ఇందులో భాగంగా (రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సు అండ్ కంప్యూటర్ విషన్) అనే అంశంపై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.శ్రీనివాసులు రెడ్డి,సైటిస్ట్ - డి,భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డిఆర్ డిఓ) బెంగళూరు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షిపణి సాంకేతికతను విశదీకరించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు కంప్యూటర్ విజన్ (సీవీ) త్వరితంగా బహుళ పరిశ్రమలను మార్చాయని, యంత్రాలు దృశ్య ప్రపంచాన్ని ఎలా గ్రహిస్తాయి,అర్థం చేసుకుంటాయి మరియు సంకర్షణ చెందుతాయనే విషయంలో సంచలనాత్మక పురోగతికి దారి తీశాయన్నారు. ఈ సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్నప్పుడు, నూతన ఆవిష్కరణల కోసం కొత్త అవకాశాలను పరిశోధకులు పరిచయం చేస్తూనే ఉన్నారు. విద్యా ర్థులు వీటిపై దృష్టిలో ఉంచుకోవాలన్నారు. కార్యకమంలో వైస్ ప్రిన్సిపాల్ రామ నాథన్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,ఐఈఈఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.కుమార్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి పుట్టినరోజు వేడుకలు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే దొమ్మ ల పాటి రమేష్ జన్మదిన వేడు కలు టిడిపి నాయకులు, కార్య కర్తలు సమక్షంలో సోమ వారం టిడిపి కార్యాలయంలో తెలి పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే ధైర్యంగా నిలబడి,వైసిపి అరాచకాలను ఎండగట్టారన్నారు. కార్యక్రమంలో యువనాయకులు యశస్వి రాజ్, చాణుక్య తేజ, శ్రీనివాసులు, శ్రీరామ్ వాల్మీకి, సుబ్రహ్మణ్యంరెడ్డి, ప్రకాష్ నాయుడు, వెంకటేష్, శ్రీనివాసులు, రమేష్ చౌదరి, రెడ్డిశేఖర్, సికిం దర్, ఫర్వీన్, రెడ్‌శేఖర్, సీపీఐ మురళి, మాధవ, శివారెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుపై ప్రత్యేక శ్రద్ధ

## ముక్కా సాయి వికాస్ రెడ్డి



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదుపై అందరూ శ్రద్ధ కనబరచాలని రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రాఘవరాజపురం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదటి స్థానం చేకూరేలా ప్రయత్నాలను ముమ్మరం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు అందరిని ఆకర్షిస్తున్నా యని అదే కోవలో సభ్యత్వ నమోదు కూడా ఇదే శ్రద్ధను కనబరచాలని సాయి వికాస్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సభ్యత్వ నమోదు కోసం యువత పోటీ పడుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గం సభ్యత్వ నమోదుకు యువత ఎంతో ఆసక్తి చూపుతున్నదని తద్వారా సభ్యత్వ నమోదుకు రైల్వేకోడూరు రాష్ట్రంలోని మొదటి స్థానాన్ని సాధించేంతవరకు నడుం బిగించే పని చేయాలని సాయి వికాస్ రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తన తండ్రి టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా రైల్వే కోడూరును తీర్చిదిద్దుతామని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో కోట్లాది రూపాయలు సిమెంట్ రోడ్లను అవసరమున్న ప్రతి చోట ప్రజల కోరిక మేరకు వేస్తున్నామని తమది చేతల ప్రభుత్వమని వట్టి మాటలు చెప్పే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి యూత్ భారీగా పాల్గొన్నారు.


# వ్యవసాయ కళాశాల ప్రారంభం






రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి సోమవారం వ్యవసాయ కళా శాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అగ్రికల్చర్ మొదటం సంవ త్సరం చేరబోయే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసా యంలో స్థిరమైన వ్యవసాయ పద్ధతులు పాటించడం వలన పర్యావరణాన్ని క్షీణత నుండి కాపాడవచ్చన్నారు. రైతులు జనాభాకు ఆహారం అందించడం ద్వారా వారు జీవనోపాధి పొందుతున్నారన్నారు. సుస్థిర వ్యవసాయం కోసం ఆధునిక వనరులు లేదా ఇన్‌పుట్‌లు వారి మారుమూల ప్రాంతం కారణంగా ఇప్పటికీ వారికి అందుబాటులో లేవని, రైతులు చాలా మంది తమ కుటుంబాల ఆహార అవసరాలను తీర్చడానికి కష్ట పడుతున్నారన్నారు. రైతులకు వారి పని నాణ్యతను మెరుగుపరచడానికి కొత్త ఇన్‌పుట్‌లను తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే సంవత్సరాల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు వ్యవసాయంలో ఉన్నత చదువులు, పరిశోధనలను అభ్యసించాలని, తద్వారా మన రైతులకు మెరుగైన వ్యవసాయ దిగుబడి, జీవన ప్రమాణాలకు భరోసా ఉంటుందని వారు తెలియ జేశారు. రైతులు పండించే పంటలు అనేక ఇతర పరిశ్రమలకు ముడి పదార్థా లుగా పనిచేస్తాయన్నారు. వ్యవసాయ కళాశాల డీన్ లోకనాథరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయం కోసం వర్షాలపై ఆధారపడటాన్ని తగ్గించే అనేక అధునాతన నీటిపారుదల పద్ధతులు ఉన్నాయన్నారు. రైతులు పంట నాణ్యతతో పాటు దిగుబడి మొత్తాన్ని పెంచడానికి సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం, గ్రీన్‌హౌస్ వ్యవసాయం భారత దేశంలోని అనేక ప్రాంతాలలో ఆచరించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పాఎల్లారెడ్డి, యూనివర్సిటీ రిజి స్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, అన్నమాచార్య యూనివర్సిటీలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫాస్ట్ న్యూస్ చానల్ ప్రారంభోత్సవంలో యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట, మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సరికొత్త అధ్యాయనం చేస్తూ వార్తే గమ్యంగా సరికొత్త ఫాస్ట్ న్యూస్ ఛానల్ ప్రారంభోత్సవంలో చైర్మన్ పెద్దపల్లి శేఖర్ ఆధ్వర్యంలో నేడు హైదరాబాదు అమీర్ పేట నందు ప్రారంభోత్సవం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జనసేననేత యల్లటూరు శ్రీనివాసరాజు ఛానల్‌ను ప్రారంభించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేననాయకులు పవన్ కుమార్, రామాంజనేయులు, అశోక్, హరికృష్ణ, చెన్నకేశవ, రమణ, బాబు పాల్గొన్నారు.

# మణెమ్మకు నివాళి అర్పించిన పంతగాని.



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం ఎర్రగుంటకోట గ్రామానికి చెందిన శివ తల్లి మణెమ్మ అనారోగ్య రీత్యా స్వర్గస్తులయ్యారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ అనుచరులతో నివాళులు అర్పించారు

# కబడ్డిలో సత్తాచాటిన ఆదిత్య కళాశాల విద్యార్థి

### - సౌత్ జోన్ కబడ్డీ జట్టుకి ఎంపిక



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : పట్టణంలోని రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సర బిఎస్సీ చదువుతున్న విద్యార్థి టి.శ్రావణ లక్ష్మీకర్ సౌత్ జోన్ కబడ్డీ జట్టుకి ఎంపికయినట్లు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఎస్.వి.యూనివర్సిటీలో జరిగిన కబడ్డీ జట్టు ఎంపిక పోటీలలో సుమారుగా 300 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో అత్యంత ప్రతిభ కనబరిచిన టి.శ్రావణ్ లక్ష్మీకర్ ని సౌత్ జోన్ కబడ్డీ జట్టుకి ఎంపిక చేశారని తెలిపారు. ఈనెల 30వ తేదీ (గురువారం) ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ చెన్నైలో జరిగే సౌత్ జోన్ కబడ్డీ పోటీలలో ఆ విద్యార్థి పాల్గొంటాడని తెలిపారు. సౌత్ జోన్ కబడ్డీ జట్టుకు ఎంపికైన విద్యార్థినీ అందుకు కృషి చేసిన ఇన్చార్జి బి.రాజేంద్ర నాయక్,టీమ్ మేనేజర్ డి.సోమశేఖర్లను ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# టిడిపి సభ్యత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024-26 వ సంవత్సరంకు గాను సభ్యత్వ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా మదన్మో హన్ మాట్లాడుతూ గతంలో ప్రమాద బీమా 2 లక్షల మాత్రమేనని ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రమాద బీమా 5 లక్షలకి పెంచడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమో దు చేసుకొని లబ్ధి పొందాలని అవగాహన కార్యక్రమాన్ని మండల టిడిపి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు నిర్వహించారు.

# పెనగలూరులో రెవిన్యూ బ్రహ్మలు

(మొదటి పేజీ తరువాయి)

### ఉత్సవ విగ్రహంలా తాహసిల్దార్

పెనగలూరు మండలంలో ప్రస్తుతం పని చేస్తున్న తాహసిల్దార్ ఉత్సవ విగ్రహంలా మారిపోయారు. గత ఎన్నికల సమయంలో పెనగలూరు మండలానికి వచ్చిన ఆమె ఎన్నికల అయిన తర్వాత తిరిగి తమ ప్రాంతానికి వెళ్లేందుకు ఉన్నతాధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో కేవలం కార్యాలయానికి వస్తున్నామా, వెళ్తున్నామా అనే విధంగా ఉంటున్నారు కానీ ప్రజలకు మాత్రం ఎటువంటి సేవలు అందడం లేదని బహిరంగంగానే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారికి , తాహసిల్దార్ కి మధ్య ఉన్న కోల్డ్ వార్ సామాన్య ప్రజలకు మాత్రం సేవలు అందక చుక్కలు కనిపిస్తున్నాయి. ఇదే సందు అని కబ్జాదారులు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా కబ్జా జరుగుతుంది అడ్డుకోండి అని చెప్పిన చేద్దాం చూద్దాం అంటూ కాలం వెళ్లదీస్తూ మౌనంగా ఉండిపోతున్నారు. మరి రెవిన్యూ అధికారులు స్పందించక, ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంతో పెనగలూరు మండలంలో కబ్జాదారులకు రెడ్ కార్పెట్ పరిచినట్లు అయింది. చూడాలి ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుస్తారో లేదో.

### సందు దొరికితే చాలు ఇరికిస్తాం

రికార్డులలో కొంచెం సందు దొరికితే చాలు తమకు అవసరమైన నెంబర్ అవసరమైన వారి పేరుతో ఇరికిస్తామంటూ పెనగలూరు మండలం రికార్డులను అస్తవ్యస్తం చేశారు. ప్రస్తుతం 706 సర్వే నెంబర్ కు సంబంధించి రికార్డులను పరిశీలిస్తే మాత్రం మైండ్ బ్లాక్ అవ్వడం కాయం. 706 సర్వే నెంబర్లో మొత్తం రెండు ఎకరాల 50 సెంట్లు ఉంటే, సబ్ డివిజన్ యే జరగని నెంబర్లలో 706-1లో ఎక్కడ 50 సెంట్లు గ్రామకంఠం ఉంటుంది. మిగిలిన ఒక ఎకరా వేరే వాళ్ళ పేరు ఉంటుంది. మరి పట్టా ఎవరు ఇచ్చారో ఎప్పుడు ఇచ్చారో తెలియదు కానీ రికార్డులు పరిశీలిస్తే మాత్రం ఎక్కడ సందు దొరికితే అక్కడ ఇరికించారని స్పష్టంగా అర్థం అవుతుంది. ఎందుకంటే రెవిన్యూ శాఖలో ఉన్న రికార్డ్ రాసే బ్రహ్మల రాతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరి ఇంత అడ్డగోలుగా, విచ్చలవిడిగా రికార్డులను ట్యాంపరింగ్ చేస్తూ బయట వ్యక్తులకు ప్రభుత్వ భూములను, గ్రామకంఠలను అప్పగించేస్తున్న అధికారులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఆర్టీసీ డిపోలో నిరసన



రాజంపేట మేజర్ న్యూస్ : మహిళా కండక్టర్లకు రాత్రిపూట డ్యూటీ వేయవద్దని సూచించిన వేస్తున్నారని సోమవారం రాజంపేట ఆర్టీసీ డిపోలో నిరసన తెలిపారు. మహిళలకు రక్షణ లేని ప్రదేశాల్లో డ్యూటీలను వేయడం ఎంతవరకు సమాజ సమని రాజంపేట డిపో ఎన్ఎంయు లీడర్ రమణ అధికారు లకు తెలిపారు. అయినా సిఐ ఏకపక్షంగా వ్యవహరిస్తూ, చార్ట్ ఇంప్లిమెంట్ చేస్తున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

# వృద్ధులకు అన్నదానం సంతోష దాయకం



రామాపురం మేజర్‌న్యూస్: వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషదాయకంగా ఉందని గడ్డం ప్రతాప్ రెడ్డి అన్నారు మండలంలోని ప్రేమాలయంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రతాప్ రెడ్డి ఆర్థిక సాయంతో లయన్స్ క్లబ్ రాయచోటి ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్యంలోని వారికి అన్నదానం చేస్తే తన కుటుంబాన్ని దేవుడు క్షేమంగా చూస్తాడని అన్నారు స్తోమత ఉన్న వారు వృద్ధా శ్రమంలోని వృద్ధులకు అనాథ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేయడానికి ముందుకు రావాలన్నారుకార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మహబూబ్బాష రాయచోటి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శివారెడ్డి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రేమాలయ సిబ్బంది పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం

### చెన్నూరు క్లస్టర్ ఇంచార్జ్ తాడిగోట్ల వెంకట సుబ్బారెడ్డి



చెన్నూరు,మేజర్‌న్యూస్: రైతు సంక్షేమమే టీడీపీ ప్రభుత్వం ధ్యేయమని చెన్నూరు క్లస్టర్ ఇంచార్జ్ తాడిగోట్ల వెంకట సుబ్బారెడ్డి (బుజన్న) అన్నారు. మండలంలోని రామనపల్లె గ్రామపంచాయతీలో సోమవారం రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం ద్వారా 100 శాతం సబ్సిడీతో రైతులకు ఉచితంగా అందిస్తున్న మినుములు (మినికిట్స్) విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. రానున్నటువంటి రోజుల్లో రైతులకు ఇంకా మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు సునీల్, పంచాయతీ కార్యదర్శి గురువేశ్వరరావు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి ఏడు రోజులు జైలు శిక్ష

బద్వేలు, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలో ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలో భాగంగా సోమవారం అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న కాశినాయన మండలం అముగంపల్లి గ్రామం చెందినబత్తుల రమేష్ మద్యం సేవించినట్టు నిర్ధారణ కావడంతో అర్బన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి సిఆర్ నెం. 353/24 యు/ఎస్ 185 యం.వి. యాక్టు సెక్షన్ క్రింద అరెస్టు చేసి బద్వేలు అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు నందు హాజరు పరచగా అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సదరు వ్యక్తికి ఏడు రోజులు శిక్ష విధించారు.

## అర్హులైన మహిళలకు దీపావళి కానుక

### టిడిపి జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: మహాశక్తి దీపం పథకం కింద ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను అర్హులైన మహిళలందరకీ సిఎం చంద్రబాబు అందజేయడం దీపావళి కానుక అని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి అన్నారు. సోమవారం పార్టీ ఇంచార్జీ బిటెక్ రవిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. అలాగ వేంపల్లె పట్టణాభివృద్ధికీ ప్రత్యేక చొరవ చూపి కృషి చేయాలని బిటెక్ రవిని కోరారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారని, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు ఫించన్లు అందజేస్తున్నారు. అన్నా క్యాంటిన్లు పున ప్రారంభించి పేదల కడుపు నింపుతున్నారన్నారు. దీపావళి కానుకగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేయనున్నట్లు తెలిపారు. దీంతో ఐదేళ్ల కాలంలో దాదాపు రూ.13500 కోట్లు అదనపు భారం పడనుందన్నారు. ఎన్నికల హామీలను సిఎం చంద్రబాబు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమని, బిటెక్ రవి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

# సామాజిక అంశాలపై సర్వే కాంపిటీషన్లో విద్యార్థులకు బహుమతులు ప్రధానం

### ప్రధానోపాధ్యాయురాలు రహమత్ బషీర




కమలాపురం, మేజర్‌న్యూస్ : ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సామాజిక స్పృహ అనే సర్వేలో మంచి ప్రతిభ కనిపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారని ప్రధానోపాధ్యాయురాలు రహమత్ బషీర తెలిపారు సోమవారం నలింగాపల్లి జిల్లా పరిషత్ స్కూల్ నందు అక్టోబర్ నెలకుసంబంధించిన సామాజిక అంశాలపై సర్వే ఏర్పాటు చేశారు ఈ సర్వే పైన జరిగిన కాంపిటీషన్లో విజేతలకు జూనియర్స్ విభాగంలో ముగ్గురికి సీనియర్స్ విభాగంలో ముగ్గురికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏకలవ్య ఫౌండేషన్ వారు ఇలాంటి సామాజిక స్పృహ అంశాలపై విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు ఈ సమస్త ద్వారా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నారు దీంతోపాటు పిల్లలకు దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్స్ సమయంలో తీసుకొని జాగ్రత్తలు పైన అవగాహన కార్యక్రమం మానవ హక్కుల సంఘం చైర్మన్ చిలుకూరి సిద్దయ్యతో అవగాహన కార్యక్రమం జరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఏకలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరనారాయణ పాల్గొనారు.


## వీర జవాన్ కుటుంబానికి అండగా ఉంటాం

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : చత్తీస్ గడ్ మావోయిస్టు దాడిలో వీర మరణం పొందిన కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామా వాసి కొడవటికంటి రాజేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు.సోమవారం వారు వీర జవాన్ స్వగ్రామమైన పాపిరెడ్డి పల్లె గ్రామానికి పార్టీ నాయకులతో కలిసి చేరుకొని కుటుంబీకులతో కలిసి మొదటిగా వీర జవాన్ రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం వారి సభ్యులతో సమావేశమై వారిని ఓదార్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వీర జవాన్ రాజేష్ మరణ వార్త వినగానే తనను తీవ్రంగా కలచి వేసిందని అయితే నేను అందుబాటులో లేకపోవడం నా దురదృష్టకరమని వారిని కడసారి చూడలేకపోయానని అందుకని నేను చింతిస్తున్నానని ఆయన అన్నారు దేశ రక్షణలో వీర మరణం పొందిన రాజేష్‌ని జిల్లా ప్రజలు,నియోజకవర్గ ప్రజలు ఎప్పటికి మరచిపోరని ఆయన మరణం ఒక చరిత్ర అని వారు తెలిపారు వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రావాల్సిన అన్ని సదుపాయాలను జిల్లా కలెక్టర్ తో,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులతో ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించి వారికి అందవలసినటువంటి ప్రతి దానిని కూడా నేను దగ్గర ఉండి చేస్తానని వారి కుటుంబ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేటువంటి విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చించి ఉద్యోగ నియామక విషయాన్ని అతి త్వరలో నెరవేరుస్తామని అంతేకాకుండా పిల్లల చదువుకు ఎన్టీఆర్ స్కూల్ తరఫున పిల్లలకు ఉచితంగా విద్యను అందించేటువంటి కార్యక్రమాన్ని కూడా చేస్తామని నా నియోజకవర్గంలో ఇలాంటి వీర జవాన్ ఉండడం మాకందరికీ ఎంతో గర్వంగా ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్,సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి,మండల టిడిపి సీనియర్ నాయకులు పోలిరెడ్డి,ఎస్ ఆర్ శ్రీనివాసులరెడ్డి,నాయకులు సాంబశివారెడ్డి,పూజ శివయ్య,మేకల సుధాకర్, బోలా శీను , ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు సంజీవ్ ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుంచా సోమయ్య సేవలు వెలకట్టలేము




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనివాసులు కంచా సోమయ్య రెండో వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని వికలాంగుల సంఘం కార్యాలయంలో వికలాంగులకు ప్లేట్లు గ్లాసు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ కుంచా సోమయ్య సేవలో వెలకట్టలేమని , మంచి మనసున్న వ్యక్తి మనవతా మూర్తి, స్నేహశాలి, సేవ తత్వరులుగా పేరుగాంచిన స్వర్గీయ కుంచా సోమయ్య సేవలు అమోఘమని ఆయన గతంలో పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో కమిటీలో మెంబర్ గా కూడా కొనసాగారు. అలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచా సోమయ్య కుటుంబ సభ్యులు, శివ, చంద్రశేఖర్ ఉమాదేవి, చందన ,హరీష్ సుమలిక, లోకేష్‌లు పాల్గొన్నారు.

## భూ సేకరణలో అంతులేని అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

మేము అక్కడ నుండి ఖాళి చేసి బయటకు వచ్చాము. రహదారికి పోతుందని మేము కంచే వేస్తున్నామని హుస్సేన్ పీర్, పప్పిరెడ్డి చంద్రశేఖర్రెడ్డి, ముత్తుముల మల్లికార్జునరెడ్డి చెప్పారు.రిజిస్టర్ కలిగిన భూమి మాదైతే 2021లో సచివాలయ విఆర్వోలు,సర్వేయర్లు ఎవరిది అని అడిగితె వ్వారు మాది అని చెప్పి నష్టపరిహారం కాజేసేందుకు తప్పుడు సమా చార మిచ్చి అధికారులను తప్పుదారి పట్టించారన్నారు. లేక్చరర్ రంతు బాష అను వ్యక్తి తన కుమార్తె సఫియ బేగం పేరుతో ఈరి గురమ్మ ఆలియాస్ తేరేసమ్మ పేరుతో ఉన్న భూమిని 2022 పిబ్రవరిలో తప్పుడు డ్యాకుమేంట్లతో రిజిస్టర్ చేసుకున్నారు. మళ్లి కోర్టులో ఉండగా ఆన్ లైన్ చేశారు.1185/1లో భూమే లేదు. 2017 సంవత్సరం ఈ భూమిని 1ఏలో 1.94 ఎకరములు,1బిలో 0.57 సెంట్లు, 1సిలో 0.50 సెంట్లు, 1డిలో0.91 సెంట్లు .1ఈ లో 0.24 సెంట్లు వంతున విడగొట్టారు. ఇక్కడ భూమే లేకున్నా ఈరి గురమ్మ కోర్టులో ఉండగానే 2024 పిబ్రవరిలో ఆన్‌లైన్ రెవెన్యూ అధికారులు చేశారు. రంతుబాష పేరుతో నష్టపరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. 1185/1 లో భూమే లేదు.ఉన్న భూమి కోర్టులో ఉండగా ఆన్‌లైన్ ఎలా చేస్తారన్నారు. కోర్టులో ఈరి గురమ్మ ఆలియాస్ తేరేసమ్మ అనుకూలంగా తీర్పు ఇచ్చింది. మాకు 2.46 ఎకరాలు భూమిని ప్రభుత్వం రహదారి కోసం తీసుకుంది. నష్టపరిహారం ఇవ్వలేదు మరి ఈభూమి ఎక్కడ ఉంది.ఎవరికి భూమి ఇచ్చారు తెలపాలని ఆమె డిమాండ్ చేశారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

### కేసు నమోదు చేసి దర్యాప్తు

వేంపల్లె మేజర్‌న్యూస్: మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎన్.శ్రీనివాసులురెడ్డి(47) రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రంగరావు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే శ్రీనివాసులురెడ్డి తన వ్యవసాయ పెట్టుబడుల కోసం సుమారు రూ.20 లక్షలు అప్పు చేశారు. అప్పులు తీర్చలేని పరిస్థితుల్లో మనస్తాపానికి గురై, జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో తన పొలం వద్దకు వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని భార్య ఎన్.శశికళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


Hß& T { & | +# ]¤ _f ¿ø s`$ s ¿£



వేంపల్లె మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) నేడు మంగళవారం వేంపల్లెకు విచ్చేయనున్నారు. మండలంలోని ఆయా అభివృద్ధి పనులు, ఇతరత్రా కార్యక్రమాలపై సమీక్షించానున్నారు. ఉదయం 8.30 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన అందుబాటులో ఉండనున్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి



లింగాల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం పెద్ద కుడాల గ్రామంలో సోమవారం లింగాల మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బీటెక్ రవి అధ్యక్షతన వైకాపా నుండి టిడిపిలోకి 20 కుటుంబాలు చేరికలు జరుగగా బీటెక్ రవి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వాటిలో భాగంగా పెద్దకుడాల గ్రామంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరిక దేవిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, దేవిరెడ్డి శివారెడ్డి, పెద్దమల్లు జగన్ మోహన్ రెడ్డి, పెద్దమల్లు గంగా మహేశ్వర రెడ్డి, పెద్దమల్లు గంగాధర్ రెడ్డి, యమ్మానురు రమేష్ రెడ్డి, అజిగుట్టు పవన్ కుమార్ రెడ్డి, అజిగుట్టు సీతరామి రెడ్డి, నల్లబల్లె రామచంద్రరెడ్డి, దేరంగుల ప్రతాప్, దేరంగుల జగన్, దేరంగుల వెంకటేష్, దేరంగుల ఆంజనేయులు, వల్లెపు కిరణ్, బత్తల సతీష్, కంచర్ల నాగరాజు, కంచర్ల గంగులయ్య, బిల్లె రాజు, బిల్లె క్రిష్ణయ్య, శివయ్య జయచంద్రా రెడ్డి తదితరులను పార్టీ కండువా కప్పి మండల నాయకులు తదితరులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ఒక చంద్రబాబు తోనే సాధ్యం అవుతుందని ప్రతి కార్యకర్తను తెలుగుదేశం పార్టీ గుర్తుంచుకొని ఆదరిస్తుందని, పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని బీటెక్ రవికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి, ఇతర మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారించాలి

## నగర కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నగర ప్రజల నుంచి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నగర పాలక కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అనేక సమస్యలను పరిశీలిస్తూ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాధిపతులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పబ్లిక్ హెల్త్ విభాగంలో నగరంలో ఉన్న కమర్షియల్ షాపుల ట్రేడ్ లైసెన్స్ వివరాలు సకాలంలో అందించాలని, అలాగే ఇంటింటి చెత్త సేకరణ 100% పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ గారికి కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. నగరంలో చెత్త పాయింట్ల వద్ద శుభ్రతను నిరంతరం కాపాడుతూ, శుభ్రత అనంతరం బ్లీచింగ్ నిర్వహించాలని సూచించారు. ప్లానింగ్ విభాగంలో జాప్యం లేకుండా, కార్యాలయంలో వచ్చిన దరఖాస్తులపై ఫీల్డ్ ఎంక్వైరీ పూర్తిచేసి, అప్రూవల్స్ సత్వరమే ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారులను సూచించారు. అదేవిధంగా, ఎంక్రోచ్మెంట్లు తొలగించి, ఫుట్ పాతులపై ఉన్న వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అలాగే వివిధ విభాగాల అధికారులు ఆయా సమస్యలపైన త్వరితగతిన చర్యల చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 32 అర్జీలు అందగా, వాటిలో ఇంజనీరింగ్ విభాగం 14, టౌన్ ప్లానింగ్ విభాగం 8, రెవెన్యూ విభాగం 5, హెల్త్ విభాగం 4, యూపీఏ విభాగం 1 అర్జీని కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి విభాగాధిపతి తమకు చెందిన అర్జీలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కే. రాకేష్ చంద్రం, డిప్యూటీ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం సహా వివిధ విభాగ అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి

## ఎస్పీ ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు





కడప క్రైం, మేజర్‌న్యూస్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎస్.పి. వి.హర్షవర్ధన్ రాజు సోమవారం నగరం లోని ఉమేష్ చంద్ర స్మారక పోలీస్ కళ్యాణ మండపంలో పోలీసు, హోమ్ గార్డ్స్, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును పరిశీలించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో అరుణాచల, శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ స్పెషలిస్ట్ వైద్యులు డా. శ్రావణ్ కుమార్ రెడ్డి(కార్డియాలజీ), డా.జయ ప్రకాష్ (పల్మనాలజీ), డా. షైక్ నవీద్ అహ్మద్ (కార్డియాలజీ), డా.కరీముల్లా (యూరాలజీ), డా.సోహైల్ మాలిక్ (నెఫ్రాలజీ), డా.మమతేశ్వరి జంగా(గైనకాలజి), డా.క్రాంతి కుమార్ (న్యూరో సర్జన్), రిమ్స్ వైద్యులు డా.కృష్ణ చైతన్య (ఆర్థో) డా.భాగ్యలక్ష్మి (డెంటిస్ట్), డా. శివా నాయక్ (ఫిజియో థెరపిస్ట్) వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, ఇందులో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపును పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కొరకు ఏర్పాటుచేయటం జరిగిందని తెలియజేశారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితులు ఉంటాయని, విధి నిర్వహణలో వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీసు సిబ్బంది ప్రజాపరిరక్షణ బాధ్యతతోపాటు రక్తదానం చేసి స్ఫూర్తి ప్రధా తలుగా నిలిచారు. అనంతనం వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఎ.ఆర్)బి. రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్పీ మురళీధర్, పోలీస్ సంక్షేమ వైద్యశాల యూనిట్ వైద్యురాలు డా. మేరీ సుజాత, డి.పి.ఓ ఎ.ఓ జ్యోతి, ఆర్.ఐలు టైటస్, ఆనంద్, వీరేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ లు యు.వెంకట కుమార్, బి.హేమకుమార్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ డి.భాస్కర్ రెడ్డి, వన్ టౌన్ సి.ఐ రామకృష్ణ, చిన్న చౌకు సి.ఐ తేజో మూర్తి, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు డా. రాజేంద్ర ప్రసాద్, డా.సంధ్య, ఆర్.ఎస్.ఐ లు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, స్టేట్ కో-ఆప్షన్ మెంబర్ మాధవీలత, పోలీస్ వెల్ఫేర్ ఆస్పత్రి సిబ్బంది ప్రసాద్, రమణారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

# విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల పరిశీలన



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలం, ఉప్పలూరు గ్రామంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను పరిశీలించి, విత్తన నమూనాలు సేకరించి నట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. వీటి నాణ్యత ప్రమాణాల పరిశీలన నిమిత్తము ప్రయోగశాలకు పంపించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతీ నెల నమూనా లను సేకరించి ఆయా ప్రయోగశాలలకు పరిశీలనా నిమిత్తం పంపడం జరుగుతుందన్నారు. డీలర్లు నాణ్యమైన ఉత్పత్తులు అలాగే అనుమతి కలిగిన వాటిని మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. అనుమతినేని ఉత్పత్తులు విక్రయించకూడదని సూచించారు.అలాగే స్టాక్ బోర్డ్ ,స్టాక్ రిజిస్టర్లు ప్రతి రోజు రాసి ఉంచాలని కోరారు.లైసెన్స్ కనపడేలా దుకాణం లో ఉంచాలని తెలిపారు. అమ్మిన ప్రతి రైతుకి నగదు బిల్లు ఇవ్వాలన్నారు. వ్యవసాయశాఖ ఆదేశాల ప్రకారం వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంపై యువత దృష్టి సారించాలి

## యువ రైతులకు నిత్యం అందుబాటులో



ముద్దనూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగంపై యువత దృష్టి సారిస్తే, వారికి నిత్యం అందుబాటులో ఉండి వ్యవసాయపరంగా సలహాలు, సూచనలు ఇస్తూ సేవలందిస్తామని ముద్దనూరు వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలం కొలవలి గ్రాములో సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ చదివిన ఒక యువ రైతు సాగు చేస్తున్న పొలాన్ని,,అలాగే పైపు లైన్ నిర్మాణం పనులను మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి పరిశీలించి,తగు సలహాలు సూచనలు అందించినట్లు, వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తన సాఫ్ట్ వేర్ ఉద్యోగంతో పాటు వ్యవసాయం పై మక్కువ పెంచుకొని, తన కున్న బీడు పొలములో బోరు వేసి, ,పైపు లైను వేసి పంట సాగుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు..ఇలాంటి యువ రైతులకు తాము, అలాగే తమ సిబ్బంది అండగా ఉండి వ్యవసాయపరంగా వారికి ప్రతి పనిలో మా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వారికి అన్ని విధాలా సూచనలు, సలహాలు అందిస్తూ వ్యవసాయ రంగంలో ముందుకు పోవుటకు నిత్యము అందుబాటులో ఉంటామని తెలిపారు. పొలములో మట్టి నమూనాలు తీసి, భూసార పరీక్షలు చేయించి తదుపరి ఏ పంటలు సాగు చేసుకుంటే మంచిదో వివరిస్తామని తెలిపారు..చిన్న చిన్న కొండ రాళ్లు,గుండ్రాళ్ళు పొలంలో లేకుండా చూసుకోవాలి అని తెలిపారు .చౌడు నేలకు జిప్సం చల్లుకోవాలి అని సూచించారు.తదుపరి కొలవలి గ్రామంలో సాగు చేసిన కంది పంటను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించినట్లు, వివరించారు మంచి వర్షం పడినందువల్ల కంది పంట మండలం లో అన్ని చోట్ల కళ కళ లాడుతుంది అని తెలిపారు.రసం పీల్చే పురుగుల ఉధృతి నుండి పంటను కాపాడుకుంటే ఆశా జనకంగా దిగుబడులు ఉంటాయని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ సంవత్సరం కంది పంట మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకుడు రామసుంధర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నట్లు వివరించారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న మంత్రి



రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని అభి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఎమ్ ఎస్ చికెన్ సెంటర్ ఓనర్ సలీం కుమారుడి వివాహ వేడుకలకు మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రిని పెండ్లి వారు ఆత్మీయ స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా వివాహం చేసుకొని ఒక్కటైన నూతన జంటకు మంత్రి శుభాకాంక్షలు, తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మిప్రసాద్ రెడ్డి, మౌర్యారెడ్డి పాల్గొన్నారు.

# ఆర్థిక బకాయిల చెల్లింపు, ఐఆర్ కోసం ఎదురు చూపులు : యుటియఫ్



రాజంపేట,మేజర్ న్యూస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన వివిధ రకాల ఆర్థిక బకాయిలను చెల్లించడంలో కూటమి ప్రభుత్వం ఆలస్యం చేయడం తగదని, కూటమి మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఐఆర్ ఇవ్వాలని యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బి.హరి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ డి.చెంగల్ రాజు, జిల్లా కార్యదర్శులు పి. వెంకట సుబ్బయ్య,సి.వి.రమణ మూర్తి, ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాజంపేట జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వర్ణోత్సవ మండల మహాసభలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తయినప్పటికీ ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డిఏలు, సరెండర్ లీవ్, పిఎఫ్, ఎపిజిఎల్ఐ బకాయిలు వెంటనే చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయు లను పూర్తిగా బోధనకు పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం రాజంపేట, నందలూరు, పుల్లంపేట, పెనగలూరు ఓబులవారిపల్లి, చిట్వేలు మండలాల నూతన యుటిఎఫ్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య మహాసభ

రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండలంలోని వెలుగు కార్యాలయంలో ఏరియా కోఆర్డినేటర్ మల్లికార్జున రాజు ఆధ్వర్యంలో మండల సమాఖ్య మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన తెలుగు దేశం పార్టీ నాయకులు తాత నాగేంద్ర, కొమ్మ శివ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవనోపాధి కోసం మహిళలు పలు రకాల పచ్చళ్ళు చేతివృత్తులు ద్వారా వారికి ట్రైనింగ్ ఇప్పించి అదే విధంగా బ్యాంకు రుణాలతో వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు చేస్తున్నదని మహిళలందరూ దీనిపై శ్రద్ధ ఉంచి ఆర్థికంగా నిలబెట్టుకోవాలని వారు అన్నారు. పొదుపు సంఘంలో ఉన్న ప్రతి మహిళ ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరే విధంగా వెలుగు అధికారులు పనిచేస్తున్నారని అన్నారు. బ్యాంకుల ద్వారా ఏరియా కోఆర్డినేటర్ మల్లికార్జున రాజు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని ఆయనను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలుగా కే వనిత కార్యదర్శి ఎస్ షమ్మ, కోశాధికారి నీలిమ లను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఎన్ శ్రీదేవి శిరీష విజయలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మానించడం జరిగినట్లు సంఘం తెలిపింది.

# మునిసిపల్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి : సిఐటియు




రాజంపేట, మేజర్‌న్యూస్ మునిసి పల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్ డిమాండ్ చేశారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సోమవారం మున్సిపల్ కార్మికులతో కలిసి పురపాలక కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పట్టణాల విస్తరణ మేరకు కార్మికుల సంఖ్య పెంచాలని, కార్మికులకు పనిముట్లు, రక్షణ పరికరాలు అందజేసి భద్రతా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తుప్పు పట్టిన వాహనాలు మరమ్మతులు చేయించాలని, కార్మికులకు చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని కోరారు. పిఎఫ్, ఈఎస్ఐ లోపాలను సరిదిద్దాలని, ఇంజనీరింగ్ కార్మికులకు, క్లాప్ డ్రైవర్లకు జీవో నెంబర్ 36 అమలు చేయాలని, మరణించిన కార్మికుల స్థానాలలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. మునిసిపల్‌వర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి రమణ, కార్మిక నాయకులు ఎం.వి రమణ, జి.గంగయ్య, గంగయ్య, రత్నాలు, సురేష్, ఎం.రెడ్డి, నానమ్మ,లక్ష్మీదేవి,రవి పాల్గొన్నారు.

# పటాసుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి : తహసిల్దార్



నందలూరు మేజర్ న్యూస్ : దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పటాసుల దుకాణాలను నంద లూరు మండల తహసిల్దార్ అమర్నాథ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పటాసుల దుకాణం దారులు తగిన నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. దుకాణాల దగ్గర మంటలు ఏర్పడకుండా నీరు, ఇసుక వంటివి ఏర్పాటు చేసుకోవాలని దుకాణాల దగ్గరికి వచ్చే కొనుగోలుదారులకు ఇబ్బందులు కలవకుండా వాహనాలు నిలుపుటకు సరైన చోటును కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలియ జేశారు. దుకాణాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకొని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఎక్కడ పొరపాట్లు జరగకుండా దుకాణాలను నిర్వహించాలని ఆయన దుకాణదారులకు తెలిపారు. ఇప్పటి వరకు 8 దుకా ణాలతో అనుమతులు వచ్చాయని వారు దుకాణాల ఏర్పాట్లలో ఎటువంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆయన తెలియ జేశారు. ఆర్ఐ. జ్యోతిర్మయి, వీఆర్వో గంగాధర్ పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్‌కు అమ్మిన భూమిని లాక్కున్న వారిపై చర్యలు తీసుకోవాలి



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ : ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం ద్వారా ఇచ్చిన భూమిని బలవం తంగా లాక్కుంటున్న సి రవీంద్రనాథ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి దళితులతో కలిసి కలెక్టర్ చమకూరు శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెవిపల్లి మండలం తిమ్మాపురం గ్రామంలో ఉన్న భూమిని రవీంద్రనాథ్ రెడ్డి వద్ద 2006లో దాదాపు 43 ఎకరాలు ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసి భూమి కొనుగోలు పథకం కింద భూమిలేని దళితులకు 52 మందికి అదే గ్రామంలో ఉన్న కొంతమందితో పాటు పక్క గ్రామాలైన గాలి వారి పల్లి, మహాల్‌రాజుపల్లి, గ్రామాలలో ఉన్న నిరుపేద దళితులకు పంచడం జరిగిందన్నారు. కొంతమంది భూములు సాగు చేసుకుంటున్నారని, మరి కొంత మందిని రవీంద్రనాథ్ రెడ్డి మభ్యపెట్టి ,భయపెట్టి, బలవంతంగా, సంతకాలు చేయించుకుని, ఆ భూములు, నిషేధిత జాబితాలో లేనందున రిజిస్ట్రేషన్ చేసుకుని భూములు అమ్మని వారి భూమిలో సైతం కంచే వేసుకునే ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తుండే పరిస్థితులు అక్కడ ఉన్నాయని కలెక్టర్ కు వివరిం చారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ ఈవోని పిలిచి ఈ అంశాల పైన నిజ నిజాలు తేల్చి అవసరమైతే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని 10 రోజు లోపు నివేదిక నాకు పంపాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

# బెటాలియన్‌లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం భాకరాపేట పోలీస్ 11వ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు 2024 లో భాగంగా ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప ఆదేశాల మేరకు బెటాలియన్ నందు సోమవారం బెటాలియన్‌లోని కళ్యాణమండపము నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు మరియు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి, డాక్టర్లు హాజరు అయ్యి వారి సేవలను అందించారు మెడికల్ క్యాం పు నందు దాదాపు 189 మంది వరకు ఆఫీసర్స్, మెన్ కుటుంబ సభ్యులు బెటాలియన్ చుట్టూ పక్కల (గామ ప్రజలకి చిన్నపిల్లకు, వృద్ధులకు వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలుచేసి ఉచిత మందులు పంపిణి చేసారు అలాగే బ్లడ్ డొనేషన్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది 29 మంది బ్లడ్ ఇవ్వటం జరిగినది కార్యక్రమంలో ఏం. థియోఫి లాసగ, యూనిట్ మెడికల్ ఆఫీసర్ దివ్యరాణి ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ ఎస్ఐలు సిబ్బంది యూనిట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# రైతు సమస్యలు పరిష్కారం కోసమే గ్రామ సభలు



సిద్ధవటం, మేజర్ న్యూస్ రైతు భూముల రీ సర్వే తక్షణ పరిష్కారం కోసమే గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల తాసిల్దార్ మురాష వల్లి తెలియజేశారు మండల పరిధిలోని ఎస్ రాజంపేట రెవిన్యూ గ్రామ సభలో మండల తాసిల్దార్ మాట్లాడుతూ రైతు భూ సమస్యల రీసర్వే పై పరిష్కారం కోసమే గ్రామసభలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కొంతమంది రైతులు మిట్ట ప్రాంతంలో ఉన్న భూముల వద్ద రహదారుల పై అర్జీలు గ్రామ సభలో ఇచ్చారని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది మాజీ సర్పంచ్ సంజీవ రాయుడు, రమణ పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి విశేష స్పందన



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమాన్ని పార్టీ మండల నాయకులు రెడ్డెప్ప రెడ్డి లాంఛనంగా ప్రారంభించి పలువురు పార్టీ సభ్య త్వాన్ని నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సూచనతో తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జైచంద్రారెడ్డి ఆదేశాలతో చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలోని 21 పంచాయతీల్లో ప్రారంభించినట్లు చెప్పారు. నియోజక వర్గంలోనే అత్యధికంగా సభ్యత్వ నమోదులో ముందు ఉంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు, పురు షోత్తం, గోపిదిన్నె హై స్కూల్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, యువనాయకుడు జగదీష్, మాజీ సర్పంచ్ సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవిన్యూ గ్రామ సభలకు సమస్యల వెల్లువ

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ మండలంలో వారం రోజులుగా జరుగుతున్న రెవెన్యూ గ్రామ సభలకు రైతులు, కక్షిదారుల నుండి సమస్యలు వెల్లువలా వస్తున్నాయని తాసిల్దారు హరిప్రసాద్ తెలిపారు. సోమవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే నాలుగు రెవెన్యూ గ్రామాలలో జరిగిన గ్రామసభలలో రైతుల నుండి భూముల సమస్యలు వచ్చాయన్నారు. స్థానికంగా గల చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని భూముల వ్యత్యాసం సమస్యలను త్వరలో పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. రైతుల భూముల సమస్యలపై గ్రామ సభలో ఫిర్యాదులు చేస్తే పరిష్కారానికి కృషి చేస్తామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అర్జీలు ఎస్ఎల్ఏ పరిధి దాటరాదు : కలెక్టర్



రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమా వేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో కె. మధుసూదన్‌రావు, ఎస్‌డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. ప్రజలు తమ బాధలు చెప్పుకోవడానికి ఏకైక మార్గం ఈ వేదిక అని ఈ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. నాణ్యతే ప్రామాణికంగా సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి అశ్రద్ధ చూపరాదన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధి లోకి వెళ్లకుండా, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీలను స్వీకరించారు.

**ప్రజల నుండి అందిన విజ్ఞప్తులు**

ములకలచెరువు మండలం, గుడిపల్లి గ్రామం కోటిపల్లి కు చెందిన కే రమణ తాను పుట్టుకతోనే పూర్తి వికలాంగుడనని, లేవలేని పరిస్థితిలో ఉన్నానని తనకు ప్రభుత్వం మంజూరు చేసే రూ.15వేల పింఛను మంజూరు చేయాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు. పీలేరు మండలానికి చెందిన స్వాతి వికలాంగత్వంతో ఇబ్బంది పడుతున్న తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు..

# ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్

## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన డిఆర్ఓ, ఆర్డిఓ



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి కలెక్టరేట్ కార్యాలయంలో సోమ వారం ఉదయం కలెక్టర్ శ్రీధర్ చామకూరిను రాయచోటి నూతన డిఆర్ఓగా నియమితులైన కె. మధుసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జేసీ ఆదర్శ్ రాజేంద్రన్‌ను కూడా వారు కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. నూతనంగా జిల్లాకు వచ్చిన డిఆర్ఓ, ఆర్డీఓకు కలెక్టర్, జేసీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియ జేశారు. అనంతరం డిఆర్ఓ తన ఛాంబర్‌లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ నాగభూషణం, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది నూతన డిఆర్ఓ కు ఘనంగా స్వాగతం పలికారు. సుండుపల్లి మార్గంలోని ఆర్డీవో కార్యాలయంలో శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో 2005 నుంచి 2008 వరకు రాయచోటి మండల తాసిల్దారుగా పనిచేశారు. ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

# గంగమ్మకు చమర్తి జలహారతి



వీరబల్లి,మేజర్ న్యూస్:రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం సానిపాయి గ్రామంలో పర్యటిస్తూ ఎన్నో ఏళ్లగా ఎండమావులుగా ఉన్న చెరువులు ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరి జలకళ సంతరించుకోవడంతో సోమవారం నాడు సానిపాయి పెద్ద చెరువు బోడెమ్మ చెరువులలో రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు జలహారతి ఇచ్చి గంగమ్మకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబల్లి మండలంలో చెరువులలో నీరు వచ్చి నిండుకుండలా దర్శనమిస్తూ రైతులకు సాగునీరుతో పాటు చుట్టుపక్కల త్రాగునీరు సమస్య తీర్చేలా భూగర్భ జలాలలో పుష్కలంగా నీరు చేరడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి చెరువును ఆధునికరించి అన్ని చెరువులను నింపేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అందుకే చెరువుల ఆధునీకరణకు కాలువల ప్రతిష్టతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ప్రస్తుతం చెరువులలో నీరు చేరడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బానుగోపాల్ రాజు,మాజీ సర్పంచ్ నేటి వెంకటరమణ, జయరామ్ యాదవ్, లక్ష్మణ రాజు,సుబ్బరాజు, శివా నాయుడు, రఘునాథనాయుడు, శివశంకర్, మోహన్ నాయుడు, నాగయ్య, రమణ, వీర నాగయ్య, శ్రీధర్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి కేశవరాజు, బాబు రాజు, చలపతి నాయుడు, కూటాలయ్య పాల్గొన్నారు.

# విధులు మున్సిపల్ చైర్మన్ ఇంట్లో.. జీతాలు మాత్రం మున్సిపాలిటీ వా...?

బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపల్ చైర్మన్ మున్సిపాలిటీలో విధులు నిర్వహించాల్సిన సిబ్బందిని తన సొంత పనులకు కేటాయించుకొని వారికి సంబంధించిన జీతాలు బత్యాలు మాత్రం మున్సిపాలిటీ కార్యాలయ నిధుల నుంచి తీసుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.బద్వేలులో వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ అభ్యర్థి మున్సిపల్ చైర్మన్‌గా వాకమల్ల రాజగోపాల్ రెడ్డి ఎన్నిక అనంతరం తన సొంత మనుషులను 2021 సంవత్సరం కోవిడ్ సమయంలో మున్సిపాలిటీ అవసరాల దృష్ట్యా తాత్కాలికంగా 22 మంది దినసరి వేతనాల కింద సిబ్బందిని నియమించారు. కానీ వారిలో చైర్మన్‌కు సంబంధించిన ముగ్గురు సిబ్బందిని సొంత పనుల కోసం చైర్మన్ రాజగోపాల్ రెడ్డి తన సొంత వాహనం డ్రైవర్ ఒకరిని మరి ఒకరిని తనకు పిఏగా ఇంకొకరిని తన ఇంటిలోనీ అవసరాల కోసం వారిని నియమించుకొని తనసొంత పనులు చేయించుకుంటూ వారికి సంబంధించిన నెలసరి జీతాలు మాత్రము మున్సిపాలిటీ ఖాతాలో నుంచి వారికి ఇవ్వడం ఏమిటీఅని పలువురు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఆ ముగ్గురు సిబ్బందిమున్సిపాలిటీ కార్యాలయం సంబంధించిన విధులు నిర్వహించకుండా నెలకొకసారి చుట్టపుచూపుగా వచ్చి జీతాలు డ్రాచేసుకుంటూ వెళ్లడం ఎంత వరకు సమంజసం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో వైసిపిపార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాయకులు ఆడింది ఆటగా పాడింది పాటగా చలామణి అవుతూ వచ్చిన మున్సిపాలిటీ కార్యాలయం. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా ఇంకా ఇప్పటికి ముగ్గురు సిబ్బంది మున్సిపల్ చైర్మన్ సొంత పనులలలో విధులు నిర్వహిస్తున్నరంటే ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉన్నతఅధికారి మున్సిపల్ చైర్మన్ సమీప బంధువు కావడంతోనేమో ఈ విషయం తెలిసి తెలియనట్లుగా వ్యవహరిస్తున్ననరని పలువురు చెవులు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మున్సిపాలిటీ కార్యాలయంలోన ే వారిని విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీచేయాలని పలువురు కోరుకుంటున్నారు.

# ఇంతకీ...! ఆభూమి ఎవరిది...?

ఇరువర్గాలు మోహరింపు..పంటను దున్నిన మాజీ సైనికుడు - తహశీల్దార్ కార్యాలయానికి చేరిన పంచాయతీ.
కుంట పోరంబోకులో ఆర్మీ పట్టాలు ఇవ్వచ్చా..? - 25 ఏళ్లు గా సాగులో ఉన్నామం టున్న స్థానికులు.
ఇరువర్గాలు పొలంలో దిగొద్దు.





పోరుమామిళ్ళ రూరల్, మేజర్‌న్యూస్: ఆభూమికి ప్రభుత్వం ఆర్మీ కోటాలో మాకు పట్టాలు ఇచ్చారు. మాకు హక్కు ఉందని ఏకంగా సాగులో ఉన్న భూమిని ట్రాక్టర్‌తో, జేసిబితో దున్ని, చుట్టూ కంచె వేసేందుకు స్తంభాలు నాటే ప్రయత్నం చేయడంతో స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాలు పొలంలో మోహరించి కట్టెలు, రాళ్లు, తీవ్రస్థాయి లో ఘర్షణ వాతావరణం సృష్టించారు. పోలీసు లు రంగ ప్రవేశం చేసి సద్దు మనిగే లాచేశారు.కడపజిల్లాపోరుమామిళ్ళ మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలంలో సర్వేనెంబ ర్ 227 లో చెరువుకుంట వంక పోరం బోకులో సుమారు 42ఎకరాలు ఉన్నాయి.అయితే ఈభూమిలో 2010 సంవత్సరంలో ఆర్మీకోటా క్రింద ఆర్మీ ఉద్యోగి సయ్యద్ పీరాకు పట్టా ఇచ్చారు. ఈ భూమికి ఆయన హద్దులు చూపించుకోక పోవడంతో ఎక్కడభూమి ఉందో తెలియక రంగసముద్రం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి, రామిరెడ్డి, చెన్నారెడ్డి, ఇండ్ల శేఖర్ రెడ్డిలు సాగుచేసిన పైరులో అడ్డంగా నెలరోజుల సజ్జ,ఆము దాలు, కంది పంటలను జేసీబీ,ట్రాక్టర్లతో దున్నివేశారు. ఇదేమని ప్రశ్నిస్తేమాపై ఆర్మీ ఉద్యోగి మనుష్యులు తీసుకొచ్చి దాడిచేయబోయారని వారు వాపోయారు. ఎక్కడైనా చెరువు తట్టు కుంట పోరంబోకు భూమిలో పట్టాలు ఇస్తారా ఇస్తే చూపించాలని గ్రామ పెద్దలు కోరారు. వారు దానికి సమాధానం ఇవ్వలేదు. ఇరువర్గాలు తహశీల్దార్ కార్యాలయానికి చేరగా ఇరవై వర్గీయుల వాదనలను తహ శీల్దార్ విన్నారు.పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్, బద్వేలు ఆర్డీఓకు నివేదించి వారి ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని అంతవరకు భూమిలో ఎవరు దిగొద్దని ఆదేశాలు జారీచేశారు.

18 నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా
నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.

కడప జిల్లా : కడప, ఎర్రముక్కపల్లె, రిమ్స్, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు అర్బన్, దువ్వూరు, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం, బి. కోడూరు.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

## శివాలయంలో బండల ఏర్పాటుతో పాటు అన్న సమర్పణ



సుండుపల్లె మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని వీరుపాక్షేస్వారాలయం (శివాలయం)లో బండలు ఏర్పాటు చేసిన మాలేపాటి సురేష్ నాయుడు నంద్యాల శివప్రసాద్ సోమిశెట్టి మస్తాన్ బాబు రేకుల షెడ్డు కు పూర్తిగా తమ సొంత నిధులతో బండలు పరిపించి సోమవారం అయ్యప్ప గోవింద మాలాధారణ భక్తులతో పాటు సాధారణ భక్తులకు అన్న సమర్పణ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో అతి పెద్దగా శివాలయం ఉన్న అభివృద్ధికి నోచుకోలేదని తమ వంతు సహాయంగా బండలు వేయించామని ఇంకా దాతల సహాయంతో శివాలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని వారు తెలిపారు ఆలయ ప్రాంగణం మొత్తం బండలు వేయించేందుకు తమ శక్తి మేర అయ్యప్ప స్వాములు ముందుకు వచ్చారని ఆలయ అభివృద్ధి కోసం ఇంకా దాతలు సహాయసకారాలు అందించాలని పలువురు కోరుతున్నారు ప్రతిరోజు నిర్వహించే అన్న సమర్పణ కార్యక్రమానికి అయ్యప్ప గోవింద మాలాధారణ భక్తులు హాజరుకావాలని వారు కోరారు


## తంబళ్లపల్లె సమస్యలపై దృష్టి సారించండి

### ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలోని సమస్యలపై అధికారులు పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన నూతనంగా వచ్చిన కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని అధికార యంత్రాంగం ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం తో పాటు గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిలైట్లు, మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల సహకారంతో కృషి చేయాలని కోరారు. పల్లెపండగలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణాలు తో పాటు పక్క గృహాల నిర్మాణాలు వేగవంతం చేయడానికి సహకరించాలన్నారు. ఈ సమీక్షలో ఈఓ ఆర్ డి దిలీప్‌కుమార్‌నాయక్, మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ లక్కిరెడ్డిపల్లె తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్‌కుమార్ సతీష్ తాసిల్దార్ ప్రసన్నలక్ష్మి వినతపత్రం అందజేశారు అనం తరం ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్, సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు 3 వేలకు పెంచాలిలిజీవో నెంబర్ 77 ను రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేసే విధంగా చూడాలి తల్లికి వందనం ఎటువంటి శతకం లేకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని అదేవిధంగా డిగ్రీ మేజర్ మైనర్ అనేటువంటిది తీసుకొచ్చి విద్యార్థులను విద్యకు దూరం అయినటువంటి జరుగుతుంది. నూతన అన్నమయ్య జిల్లాలో యూనివర్సిటీ గాని పిజి సెంటర్ ఏర్పాటు చేయాలని ఫర్ డిమాండ్ చేశారు యువకులంలో పాదయాత్రలో చేసినటువంటి 100 రోజులు నెరవేరుస్తామన్నటువంటి హామీ వెంటనే క్యాబి నెట్లో చర్చలు జరిపి పరిష్కరించాలని చెప్పి ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు. చేయని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పిపిఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం,కొండామర్రిపల్లి జంక్షన్ నందు నూతనంగా నిర్మించిన పార్వతీ పరమేశ్వర ఫంక్షన్ హాల్ ను సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిపిఆర్ ఫంక్షన్ హాల్ ఓనర్ భాస్కర్‌తో కొన్ని సంవత్సరాలుగా మంచి అవినాభావ సంబంధం ఉందని,అలాంటి మంచి మిత్రుడు నిర్మించిన నూతన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో భాస్కర్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముందుగా ఫంక్షన్ హాల్ నిర్వాహకులు మంత్రికి బాణాసంచా, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికి, పూలబొకేలతో సన్మానించారు. కార్యక్రమం లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాయల సీమ జనసేన కన్వీనర్ రాందాస్ చౌదరీ, తంబళ్లపల్లె పరిశీలకులు మల్లికార్జున నాయుడు, పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, నాదెండ్ల అరుణ్, సోము, పఠాన్ ఖాదర్‌ఖాన్, నాగరాజు, మధుబాబు,ప్రభాకర్ టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విందులో పాల్గొన్న మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలంలోని చౌటపల్లి గ్రామం గొల్లపల్లిలో సోమవారం సోడి వెంకటేష్ యాదవ్ ఇచ్చిన విందులో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సోడి వెంకటేష్ యాదవ్ ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాలని శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి పొర్లుదండాలతో వచ్చి అమ్మవారికి బోనం సమర్పిస్తానని ముక్కుకున్నా రని మొక్కుబడి నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో మండల నాయకుడు యనమల మదనమోహన్, వెంకటేష్ యాదవ్,కాంట్రాక్టర్ రాజు, డాక్టర్ షఫీ నాయక్, ఆదిమూలం కుటుంబ సభ్యులు, టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పడిన ఏకల పాఠశాల



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వే కోడూరులో ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఏర్పడిన ఏకల పాఠశాల సమస్త ద్వారా 30 గ్రామాల్లో ప్రతిరోజు 600 మంది పిల్లలకు ధార్మిక విద్యను అందిస్తున్న మాతాజీలు అందరికీ ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ తరఫున హృదయపూర్వక అభినందనలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామిశెట్టి పార్థసారధి గారికి మరియు హేమ్రాజుకి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశం శాశ్వత సభ్యత్వం తీసుకున్న మేడా విజయశేఖర్ రెడ్డి



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట బైపాస్ లోని తెలుగుదేశం కార్యాలయం మేడా బాబు భవన్‌లో నారా చంద్రబాబు, లోకేష్ నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన తెలుగుదేశం సభ్యత నమోదు కార్యక్రమంలో మొదట తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకోవడంతో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరు సభ్యత్వాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం నిర్వ హిస్తున్న సభ్యత్వ కార్యక్రమానికి అశేష ఆదరణ లభించిందన్నారు రాష్టంలో అత్యధిక సభ్యత్వాలు చేయించిన నియోజకవర్గంగా రాజంపేటను మొదటి స్థానంలో నిలబెట్టాలన్నారు. తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానన్నారు ప్రతి ఒక్కరూ ఈరెఫెరల్ నెంబర్ 05958182తో వారి సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో చెన్నయ్య గారి పల్లి సర్పంచ్ మేడా రాజశేఖర్ రెడ్డి, నందలూరు మండలం మాజీ ఎంపీపీ లక్ష్మీనరసయ్య, నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, మదన్‌మోహనాపురం సర్పంచ్ యానాది, ఆడపూరు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు దాసరి రాజు వాణి, రాజంపేట తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, తెదేపా సీనియర్ నాయకులు చింతగింజల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక కృషి

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గంలోని క్రైస్తవుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాషా స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని సీఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు మదనపల్లె యునైటెడ్ బ్లెస్డ్ చర్చస్ అసోసియేషన్ తరపున ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధితోపాటు ఆస్తుల పరిరక్షణకు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో శానిటోరియంలో క్రిస్టియన్ ఆస్తులు అక్రమణకు గురయ్యాయని ఆరోపించారు. క్రైస్తవులందరూ శానిటోరియంలో ఆక్రమణకు గురి అయిన ఆస్తులు తిరిగి రాబట్టుకొని వాటిని కాపాడుకునేందుకు కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చల్లని వాతావరణానికి మారుపేరు మదనపల్లె అని,తాను చిన్నతనంలో శానిటోరియం పాఠశాలలో చదువుకున్నామని ఆ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని గుర్తుచేశారు. అనంతరం ఫాస్టర్లు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్టియన్ భవన్ గుంటూరు పట్టణంలో 10 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని,క్రిస్టియన్ పాస్టర్లకు సూపర్ సిక్స్ పథకాలలో వేతనం అందించేందుకు చర్యలు చేపడుతుండడం ఎంతో సంతోషమని తెలిపారు. ఎమ్మెల్యే క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె యునైటెడ్ బ్లెస్డ్ చర్చస్ అసోసియేషన్ పాస్టర్ డేవిడ్ రాజు,పాస్టర్ మాథ్యూస్, సిఎస్ఐ చర్చి సెక్రటరీ భక్తవత్సలం,మాస్టర్ బోనాసి జాన్ బాబు,పాస్టర్ పాల్ వెంకటరమణ, పాస్టర్ లేవి ప్రభుదాస్,పాస్టర్ జాన్ అధిశయం,పాస్టర్ శ్యామ్ అర్థర్,పాస్టర్ జె.శామ్యూల్ (సీనియర్ ల్యాబ్ టెక్నాలజిస్ట్,ఏఎంసి) పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డి.ఎస్.పి





పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాలలో భాగంగా పులివెందుల పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని డిఎస్పి మురళి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులివెం దుల సిఐ జీవన్ గంగానాథ్ బాబు, ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి, వేంపల్లి సీఐ సురేష్ ,ఎస్ఐ నారాయణ ఇతర పోలీసు అధికారులు, పోలీస్ లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛం దంగా రక్తదానం చేసిన యువకులను పోలీస్ సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రక్తనిధి వైద్యులు డాక్టర్ భార్గవ్,డాక్టర్ నాహిద్, డాక్టర్ రాజేశ్వరి, స్టాఫ్ నర్స్ అన్నమ్మల్, ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ రఫీ,స్నేహిత అమృత హస్తం సేవా సమితి వారు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత బ్రిడ్జి,మరమ్మత్తులు చేయించిన ఎస్.ఐ. చిరంజీవి



కలసపాడు మేజర్న్యూస్ : మండలంలోని శంఖవరం ముద్ధవారిపల్లె సమీపంలో ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు మధ్యలో పురాతన బ్రిడ్జి గత నెలలో కురిసిన తుఫాను వర్షం తాకి డికి కూలిపోయిన సందర్భంగా రాక పోకలు స్తంభించడం తో వాహన చోదకులు బాటసారులు ద్విచక్ర వాహన దారులు శంఖవరం గ్రామంలోని వీది రోడ్డు మీదుగా ప్రయాణికులు వాహన దారులు ప్రజలు ఇబ్బందులు పడుతుండగా తాత్కాలికంగా మట్టితో పూడ్చడ%శీ% జరిగింది. మరో దఫా ఇటీవల కురిసిన వర్షాలకు ఆ బ్రిడ్జిపై ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో ప్రధాన రహదారి అయిన ఈ బ్రిడ్జి వద్ద వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఇటీవల కురిసిన వర్షాలకు శంఖవరం వద్ద రెండవ సారి అమోరిపై ఉన్న మట్టి గుంతగా మా రడంతో వాహనదారులు ప్రయాణికులు పడుతున్న అవస్థలను, పట్టించుకోలేదు పలువురు నాయకులు ఆరోపించారు. కలసపాడు మండలంలోని శంఖవరం ముద్దం వారి పల్లె మధ్యలో పురాతన మోరి వర్షానికి కూలడంతో అ మోరికి మరమ్మతులు చేయ వలసిన అధికారులు మోరి పై కొంత మట్టి వేసి పట్టించుకోకుండా వదిలేయడంతో వాహన దారులు ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నామని ఎవరికి చెప్పుకోవాలో మా బాధలంటూ ప్రయాణికులు వాపో తున్న పరిస్థితుల్లో ఏ ఒక్కరూ దృష్టి నిలిపక పోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పలు అవస్థలు, పడుతున్న విషయం గమనించిన కలసపాడు ఎస్ ఐ చిరంజీవి దాతృత్వంతో మరో సారి శంఖవరం వద్ద గల బ్రిడ్జికి మరమ్మత్తులు చేపట్టి ఆయన దాతృత్వాన్న సాటుకు న్నారు. ఇటీవల పిడుగుపల్లె వద్ద తీసిన కేబుల్ లైన్ గుంతలో స్కూటరు లో బద్వేలు నుండి కలసపాడు వైపునకు వస్తున్న సమయంలో పుల్లా రెడ్డీ పల్లే గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందారు.మరో యువకుడు ఈ రామాపురం గ్రామానికి చెందిన మరో యువకుడు స్వల్ప గాయాలతో బయట పడ్డ విషయం తెలిసిందే. కలస పాడు సబ్ఇన్స్పెక్టర్ చిరంజీవి చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్టిపిపి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే పోరాటం తప్పదు


## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర



యర్రగుంట్ల, మేజర్న్యూస్: డాక్టర్ యంవిఆర్ రాయల సీమ తాప విద్యుత్ కేంద్రం (ఆర్ టి పి పి) నిర్మాణం తమ భావితరాలు బాగుపడతాయన్న ఆశతో వివిధ దశలలో భూములు ఇచ్చారు. వారికి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 98 ప్రకారం 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలి. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి. గంగా సురేష్‌లు సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ కలసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్టిపిపి నిర్మాణం కోసం వివిధ దశలలో రైతులు భూములు కోల్పోయారని భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 98 ప్రకారం 50 శాతం ఉద్యోగాలు ఇవ్వా ల్సి ఉన్నప్పటికీ జన్కో యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఉద్యో గులు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన మండిప డ్డారు. 2011లో నోటిఫికేషన్ ఇచ్చి తర్వాత ఒక నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో అక్రమంగా చీకటి ఉత్తర వులు జారీ చేసి అడ్డగోలుగా శాశ్వత ఉద్యోగాలు అధికార పార్టీ కార్యక ర్తలకు కట్టబెట్టారన్నారు .భూములు , ఇండ్లు కోల్పోయి నిర్వాసి తులుగా ఉన్న వారికి ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ కుండా వారి పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభు త్వాలు అన్నీ కూడా భూములు కోల్పోయిన సరైన న్యాయం చేయలేదని కనీసం ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయినా స్పందించి భూములు కోల్పోయిన వారికి చట్టబద్ధంగా రావాల్సిన ఉద్యోగలను వారికి అందించాలని కోరారు . భూములు కోల్పోయిన వారికి గతంలో ఒప్పంద ప్రాతిపదికన కల్పించిన ఉద్యోగాలు చాలి చాలని జీతాలతో ఉన్నాయని, అది కూడా కొంతమంది మాత్రమే ఉద్యోగాలు కల్పించారని , ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆనేక మంది అవస్థలు పడుతున్నారు .ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు . ఏపీ జెన్ కో ఆధ్వర్యంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో ఖాళీ ఉద్యోగాలు మెండుగా ఉన్న నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి భూ నిర్వాసితులకు చట్టబద్ధంగా రావాల్సిన ఉద్యోగాలు వారికి కల్పించాలని కోరారు. లేనిపక్షంలో భూ కోల్పోయిన వారి కోసం పోరాటాలు చేస్తామని హెచ్చ రించారు. భూ నిర్వాసితులు పాల్గొన్నారు

# పాస్ బుక్ ఇవ్వాలని ఆర్డీవోకు వినతి

## రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య




కడప, మేజర్న్యూస్ : ఆవుల లక్ష్మీదేవికి సంబంధించిన భూమిని ఆన్లైన్లో చేసి పాస్ బుక్ ఇవ్వవలసినదిగా బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య కడప ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాపల్లె నివాసురాలైన ఆవుల లక్ష్మీదేవికి ఉక్కాయ పల్లె పొలంలో సర్వేనెంబర్ 253/1,0.53 సెంట్లు కలదు ఈ భూమి పత్రాలు మొదటిలో ఆవుల లక్ష్మీదేవి వారి భర్త మీద కలదు 2013లో మరణించడం జరిగిందన్నారు.అప్పట్లో ఎమ్మార్వో ఆమె పేరు మీద పాస్ బుక్, ఆన్లైన్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు.ఆ భూమి మీద పాతకడప సహకార బ్యాంకులో లోను కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు చూస్తే ఆ భూమిని ఆన్లైలో ఆమె పేరును ఆర్డీవో ఆవుల లక్ష్మీదేవి పేరును ఆన్లైన్లో చేర్చి ఆమెకు న్యాయం చేయగలరని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హలో మాదిగ చలో కడప కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## ఖాజీపేట మండల ఎమ్మెస్పీ ఇంచార్జ్ మాతయ్య మాదిగ



ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని మాదిగలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు అందరూ కలసి భారీ సంఖ్యలో హాజరై కడప జిల్లాలో జరగనున్న ఎమ్మార్పీఎస్ అధ్య క్షుడు మంద కృష్ణ మాదిగ పర్యటనని విజయవంతం చేయాలని ఖాజీపేట ఎమ్మెస్పీ ఇంచార్జ్ మాతయ్య మాదిగ పిలుపునిచ్చారు. అనంతరం ఖాజీపేట లో ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు జయరాం మాదిగ ఆధ్వర్యంలో జరిగిన విలేఖరుల సమావేశంలో జయరాం మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 4.11.2024.వ తేదీన ఉమ్మడి కడప జిల్లాల పర్యటన కి వచేస్తున్న సందర్భాన మన హక్కుల కోసం పోరాడుతున్న ఆయనకి మద్దతుగా మన మండలంలోని ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని. విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖాజీపేట ఎమ్మెస్పీ మండలం ఇంచార్జ్ మాతయ్య మాదిగ మాట్లాడుతూ.. మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు ముప్పై సంవత్సరాల ఏబిసిడి వర్గీకరణ పైన సుప్రీంకోర్టులో విజయం సాధించిన ఆనం తరం కడప ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా వచ్చేనెల 4వ తేదీన కడప జిల్లాలో పర్యటించనున్నారు ఆయన పర్యటనని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరికీ ఉందని తెలిపారు.కావున మాదిగలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెస్పీ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ. ఈరి జోనేస్ మాదిగ ఎమ్మెస్పీ కడపజిల్లా సినియర్ నాయకుడు.టి. జయరామ్ మాదిగ ముత్తలూరుపాడు గ్రామ అధ్యక్షుడు ఎమ్మెస్పీ గ్రామ అధ్యక్షులు గంగయ్య మాదిగ. నాగసానిపల్లి గ్రామ అధ్యక్షులు లద్దు మాదిగ పాపయ్య మాజీ ఎంపిటిసి గుడిసె వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

## ఎస్సై తిరుపాల్ నాయక్



వేంపల్లె, మేజర్‌న్యూస్: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. సోమవారం స్థానిక గండిరోడ్డులోని సూమో స్టాండ్ పరిసరాల్లో జూదం ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు చేశారు. దీంతో నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.7500 ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేశారు. జూదం జోళికీ వెళ్లోద్దని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని ఎస్సై వెల్లడించారు.

# ఏకల్ విద్యాలయ మాస వర్గలు



కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలం బాలయ్య పల్లె గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం నందు సుధా వెంకట సుబ్బారెడ్డి దేవస్థానం వ్యవస్థాపకులు కార్యక్రమ వసతులు కల్పించారు. ఏకల్ విద్యాలయ, అయ్యప్ప స్వాములు,హిందూ జన చైతన్య కమిటీ మరియు హిందూ వాహిని పాల్గొనారు ఈ సందర్భంగా కాశి నాయన సంచు ఏకల్ విద్యాలయం సంచ్ సాధక్ ఒబ్బినేని వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో యుక్త వయసు ఉన్న పిల్లలకు రామాయణం మహాభారతం భగవద్గీత పై అవగాహన కల్పిస్తూ పెద్ద వయసు ఉన్న వారికి దేవాలయములో భజన కార్యక్రమాలు హిందు ధర్మం పై ఉన్న సందేహాలు అపోహాలు పూజా విధానం పైన గ్రామాలలో ఉన్న దేవాలయ కమిటీ పెద్దలు ఎప్పటికప్పుడు అందరికీ తెలియజేసే విధంగా ఉండాలని తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ భోజనం వసతి కార్యక్రమాలు ఏర్పాటుచేసిన వారు రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మం నానాటికి ఆచార్య వ్యవహారాలు తగ్గుతున్న ఈ రోజుల్లో హిందూ చైతన్య వేదిక ఏర్పాటుచేసి హిందూ ధర్మం గురించి తెలియని ఎనో విషయాలు తెలియజేసినందుకు మా గ్రామం నుంచి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుకుంటున్నా మన్నారు ఈ కార్యక్రమానికి హాజరైన వారు కాశినాయన సంచ్ ప్రముక్ సిద్ధమ్మ సమితి పెద్దలు హిందూ సంఘాల పెద్దలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సోమిరెడ్డిపల్లి సచివాలయం-1లో ఆధార్ ప్రత్యేక క్యాంపు

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండల కేంద్రమైన సోమిరెడ్డి పల్లె సచివాలయం-1లో నేడు,రేపు ఆధార్ ప్రత్యేక క్యాంపు ప్రక్రియను చేపడుతున్నట్టు మండల డెవలప్మెంట్ ఆఫీసర్(ఎండిఓ) వెంగముని రెడ్డి,ఏఓ మల్లికార్జున తెలియచేశారు కావున మండలంలోని విద్యార్థులు,ప్రజలు ప్రతి ఒక్కరు ఈ ఆధార్ ప్రత్యేక క్యాంప్ కార్యక్రమంలో పాల్గొని మీ ఆధార్ కార్డులో ఏదైనా పేరు తప్పులు,పుట్టిన తేది తప్పులు,లేదా ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే వాటిని సవరించుకోగలరని ఈ ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకోగలరని వారు తెలియజేశారు.ఈ ప్రత్యేక క్యాంపును ఎంపీపీ వీరనారాయణరెడ్డి ప్రత్యేకంగా పరిశీలించి ప్రజల ద్వారా వారి దృష్టికి వచ్చిన సమస్యలను తాధికారులతో మాట్లాడి పరిష్కారం చూపేలా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చాట్ల ప్రభాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేమలూరులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



అట్లూరు, మేజర్‌న్యూస్: ఎపి టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024-2026 రెండు సంవత్సరాల కాలానికి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రముఖ క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అట్లూరు మండలం లోని వేమలూరు గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్లూరు టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి స్థానిక టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటసుబ్బయ్య లు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు ఓటర్లు పాల్గొని టిడిపి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు ఈ సందర్భంగా ప్రముఖ క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్, టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా అందిస్తారని సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణిస్తే చనిపోయిన రోజే అంత్యక్రియలకు కోసం 10వేలు రూపాయలను పార్టీ ఇవ్వడం జరుగుతుందని కార్యకర్తల కుటుంబాలు ఆర్థిక కారణాల దృష్ట్యా పిల్లల చదువులు మధ్యలో ఆగిపోయిన కార్యకర్తలు తీవ్ర అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో చికిత్స తీసుకోలేని స్థితిలో ఉన్నా అటువంటి వారికి పార్టీ అండగా నిలిచి ఆర్థిక సాయం అందిస్తుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు టిడిపి పార్టీ ఎల్లవేళలా ఎప్పుడూ అండగా నిలుస్తుందని విద్య, వైద్యం , ఉపాధి తదితర అవసరాల కోసం పార్టీ అండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ కూడా టిడిపి సభ్యత్వాన్ని తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బూత్, క్లస్టర్ యూ నిట్ ఇన్చార్జ్‌లు, మన్యం మహేశ్వర్ రెడ్డి సురా గంగిరెడ్డి, రాజారెడ్డి, గోపాల్ రెడ్డి, రామసుబ్బయ్య రామకృష్ణ , సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు ఇచ్చి ఇప్పుడు పేదల నడ్డి విరుస్తున్నారు

## వైఎస్ఆర్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నవాడ మహేశ్వర్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ : వైయస్సార్ కడప జిల్లా మైలవరం మండల కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దన్నవాడ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంతట ఎన్నికల ప్రచారంలో భాగంగా మేము అధికారంలోకి వస్తే పెరిగిన విద్యుత్ చార్జీలను అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామని, పెంచమని పేద ప్రజలకు ఆశ చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు నెలలకే నవంబర్ ఒకటో తేదీ నుండి విద్యుత్ చార్జీలు 1-67 పైసలు పెంచుతున్నట్లు ప్రకటించారు. పేదల పక్షాన వైఎస్ఆర్సిపి ప్రజల మద్దతుతో ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించడం జరిగింది. అలాగే దీపావళి నుండి గ్యాస్ సిలిండర్ సంవత్సరం రూ.2400 ఇస్తూ మూడు సిలిండర్లతో కరెంటు చార్జీలు 70 శాతం ప్రజలకు రూ.400 నుండి రూ.500 వరకు నెలకు భారం పడుతుంది. అదే 2019-2024 సంవత్సరంలో చివర రెండు సంవత్సరాలు జగనన్న చార్జీలు కొద్దిగా పెంచడం జరిగింది. క్షవరశాల ధోబి ఘాట్, ఎస్సీ, ఎస్టీ వారికి ఉచిత విద్య ఇవ్వడం జరిగింది. అలాగే నవరత్నాలు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నెరవేర్చారు. 18 మెడికల్ కళాశాలలు రాష్ట్రానికి ఐదు సంవత్సరాలలో తీసుకురావడం జరిగింది. ప్రతి పంచాయతీకి సచివాలయం లు, రైతు భరోసా, హెల్త్ క్లినిక్, లైబ్రరీ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మీరు అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీ ఇంత వరకు నెరవేర్చలేదు. తల్లికి వందనం గోవిందా 1500 ప్రతి విద్యార్థికి, ఆడ పిల్లనిది గోవిందా, నిరుద్యోగ భృతి 3000/ గోవిందా, రైతు భరోసా, అన్న దాత సుఖీభవ గోవిందా ఉచిత గ్యాస్ గోవిందా ఇవన్నీ కాకుండా ఉచిత ఇసుక అందలేదు. ఇంటింటికి మద్యం సరఫరా చేస్తున్నావ్ తప్ప విద్య వైద్యం నిర్లక్ష్యం చేశారు. ప్రతిదీ అబద్ధాల పుట్ట తెలుగుదేశం పార్టీ ప్రజలకు మోసపు హామీలు చెప్పి అధికారంలోకి రావడం చంద్రబాబుకి వెన్నతో పెట్టిన విద్య అని, రాష్ట్రంలో ఏ నియోజక వర్గంలో చూసిన ఇసుక మద్యం పేకాట క్లబ్లో మాఫియాలు విచ్చలవిడిగా రాజ్య మేలుతున్నాయి అన్నారు. రాష్ట్రంలో మాఫియా పాలన సాగుతుందని వైయ స్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మైలవరం మండల కన్వీనర్ దన్నవాడ మహేశ్వర్ రెడ్డి అన్నారు.

# ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలి

## ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో ప్రజలు వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరే ట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో ప్రజా సమ స్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంఛార్జి జిల్లాకలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిం చారుఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికా రులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించా లన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారాప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని సంబంధిత అధికారులకు బదలాయించారు ఈ కార్యక్రమం లో వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# దీపావళి టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## ఎల్విపిఇఐ నేత్ర వైద్యులు డాక్టర్ కావ్య మాధురి



కడప సిటి మేజర్ న్యూస్: దీపావళి సందర్భంగా టపాసులు, ఇతర మందు గుండు సామాగ్రి కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్విపిఇఐ కన్సల్టెంట్ ఆఫ్థల్మాలజిస్ట్ డాక్టర్ కావ్య మాధురి బెజ్జంకి సూచించారు. ఈ మేరకు కడప వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాంగణం లోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆమె మాట్లాడుతూ కంటికి గాయమ యితే చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. టపాసులు కాల్చే టప్పుడు కంటికి గాయం అయితేవెంటనే వైద్య సహాయం పొందాలన్నారు. కంటిని మృ దువుగా కడగాలని, కంటికి రక్షణ కల్పించాలని, కన్ను నలపకూ డదన్నారు. గృహ వైద్యాలు ఉపయోగించకూడదు అన్నారు. కంటి లోపలి తునకలను తొలగించవద్దన్నారు. గాయానికి నూనె ఇతర క్రీములు పూయకూ డదన్నారు.టపాకాయలు వెలిగించే సమయంలో కేవలం మందంగా ఉన్న నూలు దుస్తులు ధరించాలని, అన్ని దుస్తులనూ బిగుతుగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో కడప ఎల్విపిఇఐ హెల్ప్‌లైన్ నంబర్ : 08562350600 / 95158 89641 లో సంప్రదించాల్సిందిగా కోరారు.